# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 91 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 22 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 91 22-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ఉపాధ్యాయుల బదిలీలు - షెడ్యూల్ విడుదల

**అమరావతి మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం మంగళవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానోపాధ్యాయులు ఐదేళ్లు, ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ కావలసి ఉంటుందని పేర్కొంది.. కేటగిరి -1కి ఒక పాయింట్, కేటగిరి-2కి రెండు పాయింట్లు, కేటగిరి-3కి మూడు పాయింట్లు, కేటగిరి-4కి ఐదు పాయింట్లు, ఐదు స్టేషన్ పాయింట్లు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సర్వీస్ పాయింట్లు ఏడాదికి 0.5గా పేర్కొంది. మే 31 నా CTటికి ఖాళీలు, పదవీ విరమణ చేసే స్థానాలు, హేతుబద్ధీకరణ ఖాళీలు, తప్పనిసరిగా బదిలీ అయ్యే స్థానాలు, ఏడాదికిపైగా గైర్హాజరైన టీచర్ల ఖాళీలు, స్టడీ లీవ్ ఖాళీలను చూపించినున్నట్లు ప్రభుత్వం వివరించింది.



## తిరుపతి గంగమాంబ విశ్వరూప దర్శనం చేసుకున్న సీఎం చంద్రబాబు

**కుప్పం, మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కుప్పంలో జరుగుతున్న శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మ వారి జాతర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , సతీమణి నారా భువనేశ్వరి లు రాష్ట్ర ప్రభుత్వం,టిటిడి

- తరువాయి 2లో..



## ఆంధ్రప్రదేశ్‌లో మెగా యోగా!

- నేటి నుంచి యోగాంధ్ర ప్రచారానికి శ్రీకారం
- నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాలు
- 30 రోజుల్లో రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేస్తాం
- జూన్ 21న ప్రధాని మోదీ సమక్షంలో మెగా ఈవెంట్
- అయిదు లక్షల మంది పాల్గొనే అవకాశం
- యోగాతో మానసిక బలం, ఆరోగ్యం స్థిరంగా ఉంటాయి
- అందరి జీవితాల్లో యోగా ఒక భాగం కావాలి
- రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు

**అమరావతి మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి



చంద్రబాబు అన్నారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో నేడు మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాని మోదీ కారణమన్నారు. మెరుగైన జీవనానికి యోగా దోహద పడుతుందన్నారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అన్నారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో

- తరువాయి 2లో..

## మన ఊరికోసం మాటామంతీ'

### ప్రారంభం కానున్న ప్రజల సమస్యలు వినేందుకు ఒక కొత్త కార్యక్రమం



**అమరావతి మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలు వినేందుకు ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. భద్రతా కారణాలు, అభిమానుల రద్దీ వంటి సవాళ్ల కారణంగా నేరుగా ప్రజలను కలవడం సాధ్యపడకపోయినా, సమస్యలు తెలుసుకోవడంలో వెనుకడుగు వేయకుండా 'మన ఊరికోసం మాటామంతీ' అనే స్క్రీన్ గ్రీవెన్స్ కార్యక్రమం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా తానిని కలవకుండానే తమ సమస్యలను వివరించవచ్చు.

**%మంగళగిరి నుండి ఈ కార్యక్రమం ప్రారంభం**

ఈ కార్యక్రమం రేపు ఉదయం 9 గంటలకు మంగళగిరి నుంచి ప్రారంభం కానుంది. తొలి విడతలో పవన్ కళ్యాణ్, శ్రీకాకుళం జిల్లా రావివలసలో ఉన్న భవానీ థియేటర్కు వచ్చే ప్రజలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నారు. ఈ విధంగా పలు గ్రామాలకు సంబంధించిన ప్రజల బాధలను, అభిప్రాయాలను స్వయంగా వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి అధికారులతో చర్చిస్తారు.

**సమస్యల పరిష్కారం**

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఇతర

- తరువాయి 2లో..



## కుంకీ ఏనుగులు వచ్చేశాయి..

- పవన్ కల్యాణ్ కు కర్నాటక సిఎం పత్రాలు అందజేత
- బెంగుళూరులో అప్పగింతల కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం డికె, మంత్రి ఈశ్వర్ ఖండ్రే
- తొలి విడతగా అయిదు కుంకీలు స్వీకరణ
- త్వరలోనే రానున్న మరో ఏనుగు
- కర్నాటక ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్

- మిగతా 2 లో..





## ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**అమరావతి మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఈ నెల 23 లేదా 24 నాటికి నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడానికి పరిస్థితులు అత్యంత అనుకూలంగా మారుతున్నాయని ఐఎండీ వెల్లడించింది.ప్రస్తుతం దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, లక్షద్వీపుల దగ్గర నైరుతీ రుతుపవనాలు ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.ఈ నెల 26 నాటికి రాయలసీమ మీదుగా రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.సాధారణంగా జూన్ 1 తర్వాత నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయి. కానీ ఈ ఏడాది అంతకంటే ముందే కేరళకు రుతుపవనాలు రానున్నాయని అధికారులు తెలిపారు. గతేడాది కూడా ఇదే సమయంలో రుతుపవనాలు కేరళ, ఈశాన్య రాష్ట్రాలను తాకినట్లు వెల్లడించారు. ఇలా ఒకేసారి రుతుపవనాలు కేరళ తీరం, ఈశాన్య ప్రాంతాలను తాకడం చాలా అరుదని ఈ ఏడాది

- తరువాయి 2లో..

## కార్యకర్తల బాధ్యత నాది, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా..

- వైసీపీ హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి
- బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్
- కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా
- ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి లోకేష్ నిర్ణయం





**ఉండవల్లి, మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తాను తీసుకుంటానని, ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్.. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తల సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇకపై ఉండవల్లి నివాసంలో కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి

- తరువాయి 2లో..

## అలిపిరి పేలుడు సూత్రదారి నంబాల హతం

**అమరావతి మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుపై 20 ఏళ్ల క్రితం తిరుపతి సమీపంలోని అలిపిరిలో హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. మనం ఇప్పుడు మావోయిస్టులుగా పిలుచుకుంటున్న నాటి నక్సలైట్లు ఈ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో బుల్లెట్ ప్రూఫ్ కారులో ప్రయాణిస్తున్న చంద్రబాబు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. అప్పటికే 9 ఏళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన బాబు%ొ% ఆ తర్వాత అప్రహతిహతంగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఏపీకి మరోమారు సీఎంగా పనిచేస్తున్నారు. నాడు కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం

- తరువాయి 2లో..



## మోదీ విశాఖ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనిత

**విశాఖపట్నం మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21వ తేదీన విశాఖ సాగర తీరంలో జరిగే

- తరువాయి 2లో..



తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## యుద్ధాల్లో ఓడేది శ్రామిక ప్రజలే!

ఇప్పుడు ప్రపంచంలో, ఏ ఖండంలో చూసినా, విన్నా, యుద్ధాలే యుద్ధాలు: దేశాల మధ్యా, ఒకే దేశంలో వేరు వేరు పక్షాల మధ్యా! యాభై ఏళ్ళ కిందట, చెరబండ రాజు రాసిన ఒక కవిత పేరు, 'విప్లవాల యుగం మనది! విప్ల విస్తే జయం మనది!' అని. ప్రస్తుత పరి స్థితి వేరే రకంగా వుంది. 'యుద్ధాల యుగం మనది! ఆప కుంటే చావు మనది!' అన్నట్టుగా ఉంది. ప్రస్తుతం ఇజ్రాయెల్%–%పాలస్తీనాల మధ్యాబీ రష్యా%–%ఉక్రె యిన్ల మధ్యా జరుగుతున్నవి భీకర యుద్ధాలు! ఈ యుద్ధాలలాగా పత్రికల్లో, టీవీల్లో, ఎక్కు వగా ప్రచారం కాని యుద్ధాలు ఎన్నో ఆఫ్రికాలో నిరంతరం ఏదో ఒక స్థాయిలో జరుగుతూనే ఉన్నాయి. బుర్కినా ఫాసో, కామెరూన్, కాంగో, ఇథియోపియా, మొజాంబిక్, నైజీరియా, సోమాలియా, సూడాన్–ఇలా ఎన్నో దేశాల్లో దాదాపు 35 సాయుధ ఘర్షణలు ఇప్పటికీ కొనసాగుతున్నట్టు వార్తలున్నాయి.

ఈ యుద్ధాల వల్లా, నిరంతరం జరిగే సాయుధ ఘర్ష ణల వల్లా, కలిగే బీభత్సాల గురించి, అనేక అంతర్జాతీయ నివేదికలు వచ్చాయి. ఆ యా దేశాల తరఫున యుద్ధం చేసే సైనికులూ, ఆ దేశాల శ్రామిక జనాలూ, పెద్దసంఖ్యల్లో చనిపోతున్నారు. బతికి ఉన్నవాళ్ళలో అనేకులు తీవ్ర గాయాలపాలై, కళ్ళూ, కాళ్ళూ, చేతులూ, పోగొట్టు కుంటున్నారు. స్త్రీలు అత్యాచారాలకు గురవుతున్నారు. పిల్లలు ఏ దిక్కూ లేని 'అనాథలవుతున్నారు. లక్షలాది మంది శరణార్థులుగా తరలిపోతున్నారు. పొలాలూ, నదులూ, చెరు వులూ, నివాసాలూ%–% అన్నీ ధ్వంసం అవు తున్నాయి. గాలి కాలుష్యం వల్లా, నీటి కాలుష్యం వల్లా, జనాలు భరించలేని, నయంకాని, జబ్బుల పాలవు తున్నారు.

ఐక్యరాజ్యసమితి నివేదికల్లోనూ, 'ప్రపంచ శాంతి గురించిన పరిశోధనా సంస్థల నివేదికల్లోనూ, యుద్ధ బీభ త్సాల గురించిన వివరాలెన్నో చూడవచ్చు. ఉదాహర ణకు, గాజా యుద్ధంలో 18 నెలల్లో 50 వేల మంది పాల స్తీనా ప్రజలు చనిపోయారు. లక్షా 13 వేలమంది ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో దాదాపు 4 వేల 5 వందల మంది పిల్లలకు, ఆ గాయాలు విషంగా మారడం వల్ల, రెండు కాళ్ళూ తీసేశారు. ఆకలి మరణాలు సరేసరి. ఇజ్రాయెల్ దాడిలో, 85 వేల టన్నుల పేలుడు పదార్థాల వల్ల, గాలి కాలుష్యం విపరీతంగా ఉందని తేలింది. అలాగే రష్యా%–%ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధంలోనూ సైనికులూ, ప్రజలూ పెద్ద ఎత్తున చనిపోయారు. రష్యాలో ఉన్న బీబీసీ వార్తా సంస్థ యూనిట్... అక్కడి స్థానిక మీడియా సంస్థలు, వలంటీర్ల సహకారంతో జరిపిన సర్వే ప్రకారం: 1 లక్షా 6 వేల 745 మంది రష్యా సైనికులు ఉక్రెయిన్‌తో జరిగిన యుద్ధంలో చని పోయారని అంచనా వేసింది. గత మూడు సంవత్స రాలలో ఆఫ్రికా దేశాలలో జరిగిన సాయుధ సంఘర్షణల్లో 3 లక్షల 30 వేలమంది చనిపోయారు.

యుద్ధ మరణాలు ఎన్ని లక్షలైనా, కోట్లు అయినా, ఉత్త అంకెలుగానే చూస్తున్నాము తప్ప దుఃఖభారంతో కుంగిపోవడం లేదు. 'నల్ల స్తూపం' అనే 1956 నాటి ఒక జర్మన్ నవలలో, ఆ రచయిత ఇలా అంటాడు: 'ఒక మనిషి చనిపోతే, అది ఒక మరణం మాత్రమే. అదే 20 లక్షలమంది చనిపోతే, అది ఒక అంకె మాత్రమే!' ఇదే రకం అభిప్రాయాన్ని, అంతకు చాలా సంవత్సరాలముందే, రెండో ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో చలం గారు, 'మ్యూజింగ్స్'లో ఇలా రాశారు: 'యుద్ధం ముందు హత్యలు! యుద్ధమంతా హత్యలు! యుద్ధం తర్వాత హత్యలు! పదివేల మందిని హత్య చేశారంటే, అది వినే వారికి ఉత్త అంకెలు. చీమలమల్లే పుట్టుకొచ్చే ఈ ప్రజ లలో పదివేల మంది ఒక సంఖ్య కాదు. మళ్ళీ నిండుకుంటారు అవలీలగా! కానీ, ఒక్క జీవితం, ఒక మనిషిది. ఆలోచించి, మాట్లాడి, ప్రేమించి, కలలు కనే ఒక్క ఇంతకీ, ఈ యుద్ధాలు ఎందుకు జరుగుతున్నాయి? పెట్టుబడిదారీ ప్రపంచంలో యుద్ధాలన్నీ స్వదేశంలోనైనా, విదేశాల్లో అయినా ప్రకృతి వనరుల్నీ, శ్రామికుల శ్రమనీ దోచే లక్ష్యంతో జరుగుతున్నాయి. ఈ విషయాన్ని అనేక పరిశోధనలు రుజువు చేశాయి. ముగ్గురు ఆఫ్రికా ఖండ పరిశోధకులు 54 ఆఫ్రికా దేశాలలో జరుగుతున్న యుద్ధాల గురించి, విస్తారంగా సమాచారం సేకరించి, 'ఆఫ్రికాలో జరుగుతున్న ఘర్షణలపై, ప్రకృతి వనరుల ప్రభావం ఉందా?' అన్న వ్యాసంలో (రిసోర్సెస్ పాలసీ మాస పత్రిక, డిసెంబర్, 2021) ఇదే సంగతిని నిరూపించారు. ఈ యుద్ధాలకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ... ఫ్రాన్సూ, అమెరికా, బ్రిటన్, రష్యా, చైనా వంటి పెద్ద దేశాల ప్రోత్సాహం ఉంది. యుద్ధాలు జరిగితే, ఆ దేశాల్లోని ఆయుధ పరిశ్రమల యజమానులకు పండగే పండగ!

సరే, ఇంతకీ యుద్ధాల సమస్యకు పరిష్కారం ఏమిటి? యుద్ధ వ్యతిరేక మేధావిగా పేరుపొందిన బ్రిటిష్ తత్వవేత్త, బెట్రండ్ రస్సెల్ ప్రకారం: 'మనుషులన్నా యుద్ధాల్నిరద్దు చేస్తారు. లేదా యుద్ధాలన్నా మనుషుల్ని రద్దు చేస్తాయి!' అయితే, ఏ రకం మనుషులు యుద్ధాల్ని రద్దు చేస్తారు? లాభాలే లక్ష్యంగా ఉన్న పెట్టుబడిదారీ మనుషులైతే యుద్ధాల్ని రద్దు చెయ్యరు కదా?శ్రామిక వర్గ మానవులు, శ్రమ దోపిడీ అనే దుర్మా ర్గాన్ని తీసిపారేసినప్పుడే, యుద్ధాలను రద్దు చెయ్య గలరు! అది జరిగేలోగా, తాత్కాలిక ఉపశమనం ఏమిటంటే, శ్రామిక జనాలు, తమ దేశాల ప్రభుత్వాలు దేశ రక్షణ పేరుతో చేసే ఆయుధ వ్యాపారాన్ని మాని ఆ వేల, లక్షల కోట్ల రూపాయల్ని విద్య మీదా, వైద్యం మీదా, ఉద్యోగాల మీదా ఖర్చుపెట్టేలా ఒత్తిడి తేవాలి. అది జరగకుండా, యుద్ధాలే కొనసాగితే, ఆ యుద్ధాల్లో ఏ దేశ ప్రభుత్వాలు గెలిచినా, ఓడిపోయేది మాత్రం అన్ని దేశాల శ్రామిక జనాలే!

## కుంకీ ఏనుగులు వచ్చేశాయి..




**బెంగుళూరు, మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి ఫలించింది.. రాష్ట్రంలో పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు, ఊళ్లపై పడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ.. ఎంతో మంది రైతుల, ప్రజల ప్రాణాలు తీసిన ఏనుగులను కట్టడి చేసేందుకు కర్నాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించే ప్రయత్నంలో ఆయన విజయం సాధించారు.. బెంగళూరులోని విధాన సౌధాలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డి కె శివకుమార్ లు ఆంధ్రప్రదేశ్‌కు అయిదు కుంకీ ఏనుగుల కు సంబంధించిన పత్రాలను ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కు అందజేశారు.. అలాగే ఆ అయిదు ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం తరపున ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, అటవీ పర్యావరణశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అప్పగించారు. ఆ ఏనుగులకు రంజని, దేవా, కృష్ణా, అభిమన్యు, మహేంద్రగా నామకరణం చేశారు.
ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతామన్నారు పవన్

**కుంకీ ఏనుగులు ఏం చేస్తాయ్?**

కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. కాగా, ఎపిలో ఏనుగుల గుంపులు పంట పొలాలు ధ్వంసం చేయడం, కొన్ని సందర్భాల్లో మనుషులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. ఈ సమస్యల నివారణకు కుంకీ ఏనుగులు అవసరం. కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ నుంచి కుంకీ ఏనుగులు పొందేందుకు పవన్ కళ్యాణ్ కొన్ని నెలల క్రితం బెంగళూరు వెళ్ళి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రులతో సమావేశమై తమ రాష్ట్రంలోని సమస్యను వివరించారు. తమ రాష్ట్రం నుంచి ఆరు కుంకీ ఏనుగులు పంపేందుకు అక్కడి ప్రభుత్వం అంగీకరించింది. వాటిని ఈ రోజు అప్పగించడం విశేషం.

## అట్టహాసంగా ప్రారంభమైన యోగాంధ్ర వేడుకలు



**అమరావతి మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జూన్ 21న విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు కర్టెన్ రైజర్గా విశాఖపట్నం ఆర్.కె. బీచ్ వద్ద బుధవారం ఉదయం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యమై వివిధ యోగాసనాలు వేసి, కార్యక్రమ ఆవశ్యకతను తెలిపిన ప్రజా ప్రతినిధులు, అధికారులు శాసన మండలి, శాసనసభ ప్రభుత్వ విప్ లు వేపాడ చిరంజీవి రావు, గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బి హెచ్ భవానీ శంకర్, ఆయుష్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, యోగా శిక్షకులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## తిరుపతి గంగమాంబ విశ్వరూప దర్శనం చేసుకున్న సీఎం చంద్రబాబు

తరఫున అమ్మ వారికి పట్టు వస్త్రాలు, సారే సమర్పించారు. శ్రీ తిరుపతి ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి జాతర నిమిత్తం బుధవారం మధ్యాహ్నం కుప్పం కు విచ్చేసిన ముఖ్యమంత్రి దంపతులు అమ్మ వారిని దర్శించుకుని చల్లని తల్లి ఆశీస్సులు పొందారు. కుప్పంలో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతర మహోత్సవాలలో చివరి ఘట్టమైన అమ్మ వారి విశ్వరూప దర్శనంతో చల్లని తల్లి కృపా కటాక్షాలు అందరిపై ఉండేలా అనుగ్రహిస్తున్నది. ఆలయం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి కి ప్రభుత్వ విప్, ఎం ఎల్ సి కంచర్ల శ్రీకాంత్,ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్ పి ఎస్. మునిరత్నం,ఆలయ చైర్మన్ రవిచంద్రబాబు స్వాగతం పలికారు .ముఖ్యమంత్రి వెంట ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్. ప్రద్యుమ్న, టిటిడి పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మణికంఠ చందోలు, కడ పిడి వికాస్ మర్మత్,టిటిడి పాలకమండల సభ్యులు వైద్యం శాంతారాం, కుప్పం మున్సిపల్ ఛైర్మన్ సెల్వం, నాయకులు డా.సురేష్ బాబు,రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో మెగా యోగా!

సంబంధించింది కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.

**అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి..**

అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అన్నారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర–2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు.

**కుప్పంలో చంద్రబాబు.. గంగమ్మకు పట్టు వస్త్రాలు..**

ముఖ్యమంత్రి సొంత నియోజవర్గం కుప్పంలో జరుగుతున్న ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో సీఎం చంద్రబాబు సతీసమేతంగా పాల్గొన్నారు.. మంగళగిరి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బుధవారం మధ్యాహ్నం కుప్పం చేరుకున్నారు. నేరుగా గంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.. అనంతరం గంగమ్మకు ప్రత్యేక పూజలు చేయించారు.

## మన ఊరికోసం మాటామంతీ'

అధికారులు కూడా పాల్గొననున్నారు. వారు ప్రజలు చెప్తున్న సమస్యలను నోటుచేసుకుని పరిష్కార చర్యలు చేపడతారు. ఈ కొత్త ప్రయత్నం ద్వారా ప్రజలతో పాలకుల మధ్య సంబంధం బలపడే అవకాశం ఉందని, సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. 'మన ఊరికోసం మాటామంతీ' ప్రజల వేదికగా నిలిచే అవకాశాలు చాలానే కనిపిస్తున్నాయి.

## ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు

అలా జరగబోతోందని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. 2017లోనూ ఇలాంటి సందర్భమే ఎదురైందని పేర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బుధ, గురువారాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, కృష్ణా, పశ్చిమ గోదావరి, నంద్యాల, వైఎస్సార్ జిల్లాల్లో అతి భారీ వర్షాలకు అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది.అటు తెలంగాణలో(%వశ్రీఖఅస్త్రుఖు%)నూ ఈ నెల 24 వరకూ ఉదయం చల్లబడి ఉంటుంది.హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రాత్రివేళల్లో అధిక వర్షం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో నగర వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది.గత రెండు రోజులుగా తెలంగాణలో 32 నుంచి 34 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. రామగుండం, ఆదిలాబాద్, జగిత్యాలలో 35 డిగ్రీల సెల్సియస్ ఉంటోంది. ఏపీలో 30 నుంచి 31 డిగ్రీల సెల్సియస్ ఉంటోందని అధికారులు తెలిపారు. తిరుపతి, చిత్తూరు సహా తూర్పు రాయలసీమలో మాత్రం 33 డిగ్రీల సెల్సియస్ ఉంటోందన్నారు.ఇప్పటికే మన దేశంలో సాగుభూమిలో 52 శాతం వర్షపాతమే ప్రధాన ఆధారం. మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో సాగు భూమి నుంచి ఏకంగా 40 శాతం దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతుపవనాలు కీలక పాత్ర వహిస్తున్నాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి ముఖ్యమైన జలాశయాలను తిరిగి నింపడానికి ఇవి ఆధారంగా ఉన్నాయి. అంతేకాకుండా దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

## అలిపిరి పేలుడు సూత్రధారి నంబాల హతం

కోసం వెళుతున్న చంద్రబాబుపై నక్సలైట్లు క్లెమోర్ మైన్లు పెట్టి పేల్చారు. ఈ దాడికి నాటి నక్సల్స్ ఉద్యమంలో గెరిల్లా పోరాటానికి నాందీ పలికిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ గంగన్న తాజాగా బుధవారం ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో హతమైపోయాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల%ౌ% వరంగల్ లోని ఇప్పటి ఎన్ఐటీ%ౌ% నాటి ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చదివి ఆ తర్వాత నేరుగా నక్సల్స్ ఉద్యమంలోకి ఎంట్రీ ఇచ్చేశాడు. ఎంట్రీ ఇవ్వడంతోనే గెరిల్లా పోరాటాలకు తెర లేపిన నంబాల కీలక రాజకీయ నేతలను టార్గెట్ చేస్తూ సాగాడు. దండకారణ్యంలో కీలక భూమిక పోషించిన నంబాల%ౌ% మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు మావోయిస్టులను సమూలంగా ఏరివేసేందుకు భారీ ఆపరేషన్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ లో ఇప్పటికే మావోయిస్టులకు పెద్ద ఎత్తున దెబ్బలు తగలగా%ౌ%తాజాగా బుధవారం చత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ జిల్లా అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో 26 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో నంబాల కూడా ఉన్నట్లు పోలీసులు చెప్పారు. చంద్రబాబుపై హత్యాయత్నంతో పాటుగా బలిమెల వంటి కీలక ఆపరేషన్లు కూడా నంబాల నేతృత్వంలోనే జరిగినట్లు సమాచారం. ఇక రాష్ట్ర విభజన జరిగిన తర్వాత విశాఖ జిల్లా పరిధిలో నాటి టీడీపీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావుతో పాటు మాజీ ఎమ్మెల్యే సివేరీ సోమలను కూడా మావోయిస్టులు హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ హత్యలకు కూడా నంబాలనే వ్యూహకర్తగా వ్యవహరించారట. మావోయిస్టుల ప్రస్థానంలో కీలక భూమిక పోషించడంతో పాటుగా నక్సల్స్ పేరును మావోయిస్టులుగా మార్చే ప్రక్రియలోనూ నంబాలది కీలక భూమికే. నంబాలపై రూ.1.5 కోట్ల మేర రివార్డు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

## కార్యకర్తల బాధ్యత నాది, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా..

నివాసానికి పిలిపించుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

### కార్యకర్తే అధినేత హామీని నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారు. హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో కార్యకర్తే అధినేత అనే లక్ష్యంతో పనిచేస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వైసీపీ విధ్వంస పాలనను ఎదుర్కొని తీవ్రంగా నష్టపోయిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారు.

### హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

దివంగత వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను కలుసుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హత్య పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేశారు. హత్య కేసు నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్ లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు పార్టీ పరంగా ఇంటిని తాకట్టు నుంచి విడిపిస్తానని హామీ ఇచ్చారు. హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్యలే మనకు స్ఫూర్తి అని.. ఇంటికి పెద్దకొడుకులా బాధ్యత తీసుకుంటానని వారికి ధైర్యం చెప్పారు. తమకు మంత్రి లోకేష్ అండగా నిలబడటం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మోదీ విశాఖ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనిత

ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్జి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితర ఉన్నతాధికారులతో కలిసి హోంమంత్రి అనిత బీచ్ రోడ్డులో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్లను ఆమె కూలంకషంగా పరిశీలించారు. యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు.

# సెలవుల్లో పనిచేయడానికి లాయర్లు ఇష్టపడటం లేదు



న్యూఢిల్లీ మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**కోర్టుల్లో కేసులు పేరుకుపోతున్న అంశంపై భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లాయర్లు సెలవు దినాల్లో పని చేయడానికి ఇష్టపడటం లేదన్నారు. వేసవి సెలవుల అనంతరం తన కేసును విచారించాలని ఓ న్యాయవాది కోరారు. సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనానికి ఆ అభ్యర్థన ఆగ్రహం తెప్పించింది. "న్యాయమూర్తులు సెలవుల్లో పనిచేస్తున్నారు. అయినా సరే పెండింగ్ కేసుల విషయంలో మమ్మల్ని నిందిస్తున్నారు. కానీ, సెలవుల్లో పనిచేయడానికి ఇష్టపడనిది న్యాయవాదులే" అని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో పనిచేసే ధర్మాసనాలకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు నోటిఫికేషన్ కూడా ఇచ్చింది.**

భారత 52వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గతవారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. 2019 మే 24న ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఆరేళ్లలో సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. 370 అధికరణం రద్దు, ఎన్నికల బాండ్ల రద్దు, పెద్దనోట్ల రద్దు, ఎస్సీల వర్గీకరణ వంటి అనేక సంచలనాత్మక కేసులలో తీర్పులు వెలువరించారు. సీజేఐగా ఆయన ఈ ఏడాది నవంబరు 23 వరకు కొనసాగుతారు.

# వైఫల్యానికి కూడా రివార్డులా..

## పాక్ సైనికాధికారి పదోన్నతిపై భాజపా ఎద్దేవా



**పాకిస్థాన్ ప్రభుత్వం తన సైనిక బలగాల ప్రధానాధికారి ఆసీమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించిన సంగతి తెలిసిందే. ఈ పదోన్నతిపై భాజపా ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ స్పందించారు. వైఫల్యానికి కూడా రివార్డులుంటాయా అంటూ పాకిస్థాన్‌ను ఎద్దేవా చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు.**

'వైఫల్యానికి కూడా రివార్డులుంటాయనే దానికి ఇదే ఉదాహరణ. భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ చావుదెబ్బతింది. 9 ఉగ్రస్థావరాలను నేలకూల్చాం. 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో పాటు వందలాది డ్రోన్‌లను ధ్వంసం చేశాం. ఆ దేశానికి చెందిన 70 మందికి పైగా సైనిక సిబ్బంది మరణించారు. మన దెబ్బ తట్టుకోలేక కాల్పుల విరమణకు అభ్యర్థించింది. అయినప్పటికీ.. పాక్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించారు. పదే పదే వైఫల్యాలు ఎదురైనప్పటికీ ఆనందాన్ని ఆస్వాదించే యువరాజు ఒకరు మాత్రమే ఉన్నారు. అది ఎవరో మనందరికీ తెలుసు' అని మాలవీయ పేర్కొన్నారు.

### పాక్ సైనిక ప్రధానాధికారికి పదోన్నతి

పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను మన బలగాలు నేలమట్టం చేశాయి. దీన్ని సహించలేని పాక్ సైన్యం మనపై ఎదురుదాడికి ప్రయత్నించింది. వీటిని మన బలగాలు తిప్పికొట్టి పాక్‌ను చావుదెబ్బ తీశాయి. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే మునీర్‌కు పదోన్నతి కల్పిస్తూ పాక్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో మునీర్ పాకిస్థాన్ చరిత్రలో ఆ స్థాయి పొందిన రెండో వ్యక్తి అయ్యారు. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత్‌తో ఇటీవల జరిగిన సైనిక సంఘర్షణలో కీలక పాత్ర పోషించిన కారణంగా ఆయనకు పదోన్నతి కల్పించినట్టు పాక్ ప్రభుత్వం ప్రకటించింది.

# ఇలాంటి పబ్లిసిటీ ఎందుకు..?

## ప్రొఫెసర్ ఆపరేషన్ సిందూర్ పోస్ట్‌పై సుప్రీం



**హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టును ఉద్దేశిస్తూ న్యాయస్థానం మందలించింది. పబ్లిసిటీ పొందేందుకు ఇలాంటి చర్యలు ఎందుకంటూ ప్రశ్నించింది.**

తనకు బెయిల్ మంజూరుచేసి విచారణ నిలిపివేయాలని ఇటీవల అలీఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటేశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈసందర్భంగా అలీఖాన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ ఆ పోస్టులో నేరపూరిత ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఏమున్నాయ్ అని వాదించారు.

ఆయన వాదనపై స్పందిస్తూ జస్టిస్ కాంత్ మాట్లాడారు. "అసలు ఏం జరుగుతోందో మీరు తెలుసుకోండి. భావ వ్యక్తీకరణ చేసే హక్కు ఉంటుంది. కానీ, ఆ విషయం గురించి మాట్లాడే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి అందరూ హక్కుల గురించి మాట్లాడుతున్నారు. కానీ, బాధ్యతల గురించి ప్రస్తావించడం లేదు. భావ వ్యక్తీకరణ చేసే హక్కు కచ్చితంగా ఉంటుంది. కానీ, వీటన్నింటి గురించి మాట్లాడే సమయం ఇదేనా..? కొందరు రాక్షసులు వచ్చి భారత్‌పై దాడి చేశారు. ఇప్పుడు మనమంతా ఐక్యంగా ఉండాలి. ఇలాంటి సమయంలో పబ్లిసిటీ పొందేందుకు ప్రయత్నాలు ఎందుకు..?"అని మందలించారు. కాగా.. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారన్న కారణంతో హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌ను ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. రాజనీతి శాస్త్ర విభాగంలో అలీఖాన్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

ఆపరేషన్ సిందూర్ గురించి మీడియా సమావేశాల్లో వివరించిన కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను ఆయన తప్పు పట్టారు. "ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్న వారు క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవాలను మాత్రమే వివరించాలి. లేకపోతే అది వంచనే అవుతుంది" అని పోస్టు పెట్టారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు..

# సోనియా, రాహుల్‌పై ఈడీ సంచలన ఆరోపణ



**నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. ఈ నేరంలో వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని పేర్కొంది. బుధవారం దిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది.**

నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది.

ఇందులోభాగంగా నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ చేస్తున్నామని తెలిపింది. ఆస్తులు ఉన్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది.

# ఎస్‌బీఐ బ్యాంకులో కన్నడ వివాదం

## స్పందించిన సీఎం సిద్ధరామయ్య



**బెంగళూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కన్నడ భాషపై జరిగిన వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. బ్యాంకు మేనేజర్ పౌరులతో నిర్లక్ష్యంగా ప్రవర్తించిన తీరు సరైనది కాదని విమర్శించారు. స్థానిక భాషను బ్యాంకు ఉద్యోగులందరూ గౌరవించాలని.. కస్టమర్లను గౌరవిస్తూ స్థానిక భాషలోనే మాట్లాడే ప్రయత్నం చేయాలని సూచించారు. సూర్యనగరలో కన్నడ మాట్లాడటానికి నిరాకరించిన ఎస్‌బీఐ మేనేజర్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఎస్‌బీఐ ఆ మేనేజర్‌ను బదిలీ చేసిందని.. ఇంతటితో ఈ సమస్య సద్దుమణిగినట్లుగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.**

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దేశంలోని అన్ని బ్యాంకుల సిబ్బందికి ఆయా ప్రాంతాల సంస్కృతి, భాష వంటి విషయాల్లో శిక్షణ ఇవ్వాలని కేంద్ర ఆర్థిక సేవల విభాగాన్ని కోరారు. భాషా వివాదం కొనసాగుతున్న వేళ ఇటువంటి వ్యాఖ్యల వల్ల ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

### అసలేమయ్యిందంటే..?

కన్నడలో మాట్లాడాలని అడిగినందుకు బెంగళూరులోని సూర్యనగరలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ కస్టమర్‌తో వాగ్వాదానికి దిగిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో బ్యాంక్ మేనేజర్‌ను కన్నడలో మాట్లాడాలని కస్టమర్ అడగగా.. కన్నడలోనే తప్పనిసరిగా మాట్లాడాలన్న నియమం ఏమైనా ఉందా అని ప్రశ్నిస్తూ..ఆమె కస్టమర్‌తో వాగ్వాదానికి దిగారు. ఎన్నటికీ తాను కన్నడలో మాట్లాడనని, ఏం చేసుకుంటావో చేసుకోమని ఆమె నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఈ వీడియో వైరల్‌గా మారడంతో పలువురు నెటిజన్లు స్పందిస్తూ.. ఎస్‌బీఐ బ్యాంకు ఉద్యోగులు అన్ని ప్రాంతాల్లో కస్టమర్లతో ఇదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. దీంతో ఎస్‌బీఐ ఆమెను బదిలీ చేసింది. బ్యాంకు మేనేజర్ వ్యాఖ్యలపై కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో భాషా సంఘాలు తీవ్ర నిరసన తెలిపాయి. కన్నడ భాషపై బ్యాంకు మేనేజర్ తీరును వ్యతిరేకిస్తూ.. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు కర్ణాటక రక్షణ వేదికే సంఘం ప్రకటించింది. ఎస్‌బీఐ ఉద్యోగులు కస్టమర్లను పదే పదే అగౌరవపరుస్తున్నారని.. స్థానిక భాషలో ప్రాథమిక సేవలను అందించడంలో ఎస్‌బీఐ విఫలమయ్యిందని ఆరోపించింది.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

గురువారం 22 మే 2025

# శ్రీమతి ఆకెళ్ళ బాలభానుకు గౌరవ డాక్టర్ ప్రదానం




**అమలాపురం, మే 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** అమలాపురం పట్టణానికి చెందిన సంస్కృత లెక్చరర్, ప్రముఖ సాహితీవేత్త, అవధాని శ్రీమతి ఆకెళ్ళ బాల భానుకు ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. న్యూఢిల్లీలో మంచ్ ఆడిటోరియంలో వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చిన్నారావు ఆధ్వర్యంలో జరిగిన 2025 జాతీయ అవార్డులు, గౌరవ డాక్టరేట్లు ప్రదానం కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ ను శ్రీమతి ఆకెళ్ళ బాల భాను అందుకున్నారు. శ్రీమతి బాల భానుకు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల కోనసీమలో ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీశ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తి మండ ప్రతాప్, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ శ్రీమతి కొల్లి రమావతి, శ్రీ శ్రీ కళావేదిక ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారథి, శ్రీ శ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ అధ్యక్షులు, నడక కవి డాక్టర్ నల్లా నరసింహమూర్తి, కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ, శ్రీశ్రీ కళావేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు నాని రాజు, కోనసీమ మహిళా మండలి మాజీ అధ్యక్షురాలు రచయిత్రి పోలిశెట్టి అనంతలక్ష్మి దేవి, జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కత్తుల ఆనందరావు, కదలి రామకృష్ణారావు బుధవారం శ్రీమతి ఆకెళ్ళ బాల భానును ప్రత్యేకంగా అభినందించారు.

# పహాల్గం పరిణామాలపై పార్లమెంటును సమావేశపరచాలి

## -సిడబ్లుసి సభ్యులు గిడుగు డిమాండ్




**అమలాపురం, మే 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పహాల్గంలో ఉగ్రదాడి అనంతర పరిణామాలపై కేంద్రం వెంటనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు.బుధవారం నాడుఅమలాపురం పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. దేశంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా పెహల్గాంలో జరిగిన సంఘటనలో టెర్రరిస్టులను పట్టుకోవాల్సిన బాధ్యతను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. పహాల్గం దాడి జరిగి నెల కావస్తున్న ఇప్పటి వరకు ఒక్క టెర్రరిస్టును కూడా ఎందుకు పట్టుకోలేదో మాకు అర్థం కావట్లేదని అన్నారు. ఈ ఘటనపై ప్రజలకు కూడా వాస్తవం తెలియజేయవలసి ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం పూర్తిగా చేయవలసిన బాధ్యతలను నెరవేర్చటం లేదని రుద్రరాజు మండిపడ్డారు. పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్షాలకు తెలియజేయవలసిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉన్నప్పటికీ ఒంటెద్దు పోకడతో ముందుకు పోతున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు శ్రీనివాస్, పీసీసి అధికార ప్రతినిధి, పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబి, అయితాబత్తుల సుభాషిని, యార్లగడ్డ రవీంద్ర, కుడుపూడి శ్రీనివాస్, ఏలేశ్వరపు రాధాకృష్ణ, మొల్లేటి వెంకటేశ్వరరావు, అడపా మాచరయ్య, తోపెల్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పాలింగి రవిచంద్ర.



**ఆత్రేయపురం, మే 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఆత్రేయపురం మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పాలింగి రవిచంద్ర రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కొత్తపేటలో జరిగిన టీడీపీ మినీ మహానాడులో ఎమ్మెల్యే బండారు సత్యనందరావు అధ్యక్షతన మండలాలకు సంబంధించి ఎస్సీ సెల్ అధ్యక్షులను ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ రవిచంద్ర పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడని, గత ఎన్నికల్లో ప్రతి గ్రామం, గడప వరకు వెళ్లి ఎమ్మెల్యే బండారు గెలుపు కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా మరోసారి ఈ బాధ్యత లభించిందని తెలిపారు. రవిచంద్ర నియామకంపై పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు, అనుచరులు అభినందనలు తెలిపారు.

# గాయపడిన వ్యక్తికి అక్షయ సేవాసంస్థ రూ.17500 ఆర్థిక సహాయం.



**రావులపాలెం: మే 21, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రావులపాలెం గ్రామానికి చెందిన ఆకుల లోవరాజు (జర్నలిస్ట్) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడారు. ఈ ప్రమాదంలో ఆయన కాలు మూడు చోట్ల విరిగిపోవడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే రెండు ఆపరేషన్లు నిర్వహించబడగా, ఇంకా ఒక ముఖ్యమైన శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న లోవరాజు కుటుంబానికి అక్షయ సేవా సంస్థ చేయూతనిచ్చింది. ఈ నేపథ్యంలో, సంస్థ ద్వారా మొత్తం రూ.17,500 సహాయంగా అందజేసారు. చిన్నం తేజ రెడ్డి రూ.10,000, మిరియాల సుబ్బరాజు రూ.5,000, కే.పావని రూ.1,000, లంకె వెంకటేశ్వర్లు రూ.500 ఈ మొత్తం లోవరాజు పెద్దమ్మకి సంస్థ సభ్యులు స్వయంగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న అక్షయ సేవా సంస్థ సభ్యులకు లోవరాజు కుటుంబం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# వాడపల్లి వెంకన్న సన్నిధిలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ.



**ఆత్రేయపురం: మే 21, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** కోనసీమ తిరుమలగా ఖ్యాతిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు వారాల ప్రత్యేక దర్శనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం రోజున రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ ఆలయాన్ని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో స్వాగతం అందించిన ఆలయ అధికారులు, ఆయనకు శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనాన్ని కలిపించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు చేతుల మీదుగా పాకా సత్యనారాయణకి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకుంటున్న ఈ పుణ్యక్షేత్రానికి ఉత్సవాల కలతో నిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# కొత్తపేట ఎ.జి.పి.గా జి.పి. నాయుడు



**కొత్తపేట: మే 21, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** కొత్తపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది గాలిదేవర పుల్లయ్య నాయుడు ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా (ఎ.జి.పి.) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి జి. ప్రతిభాదేవి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. కొత్తపేట సీనియర్, జూనియర్ సివిల్ కోర్టుల్లో ప్రభుత్వ తరపున నాయుడు సివిల్ దావాలన్నిటికి న్యాయవాది గా వ్యవహరించనున్నారు. గతంలో 2005 నుంచి 2012 వరకు, తర్వాత 2015 నుంచి 2019 వరకు ఆయన ఇదే పదవిలో పనిచేశారు. మరోసారి ఆయన మూడేళ్ల కాలానికి ఈ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.


# కాళేశ్వరం పుష్కరాలకు స్పెషల్ బస్సులు

**అమలాపురం, మే 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** అమలాపురం డిపో నుండి కాళేశ్వరం పుష్కరాలకి మరిన్ని స్పెషల్ బస్సులు నడుపుతున్నారు.22-05-24 అమలాపురం నుండి రెండు ఇంద్ర ఏసీ బస్సు లు ఫుల్ అయినా కారణంగా భక్తుల నుండి వచ్చిన విశేష ఆదరణ వలన మరల 24-05-25 శనివారం రోజున ఇంద్ర ఏసీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి తెలిపారు. మరిన్ని వివరాలకు రిజర్వేషన్ కౌంటర్ ఇంచార్జ్ ఎన్. వరహాల బాబును 9676266777 సంప్రదించ వలసిందిగా తెలియజేసారు.




# ఎండియు వాహనాల రద్దు జీవో ఉపసంహరించుకోవాలి

## -ప్రభుత్వానికి ఎండియు ఆపరేటర్ల విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం, మే 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రజలకు ప్రతినెలా సక్రమంగా ఇంటింటికీ రేషన్ అందచేస్తున్న ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను ఉపసంహరించుకోవాలని ఎండియు ఆపరేటర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాము తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారంతా డిమాండ్ చేశారు.2027 వరకు కొనసాగేందుకు తమకు గడువు ఉన్నప్పటికీ రాష్ట్ర మంత్రిమండలి తమపై వేటు వేస్తూ అర్థాంతరంగా నిర్ణయం తీసుకోవడం అన్యాయమని వారంతా ఆవేదన వ్యక్తంచేశారు.ఈ మేరకు శ్రీ అన్నపూర్ణ రాజమహేంద్రవరం అర్బన్ మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరిజిల్లాలోని ఎండియు ఆపరేటర్లు బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి తమ నిరసన తెలియజేశారు.అనంతరం వారంతా కలెక్టర్ పి.ప్రశాంతిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఆరే చిన్ని మాట్లాడుతూ తమ కుటుంబాలను రోడ్డున పడ వేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 9,260:రైస్ మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ వాహనాలను 201జనవరి 27 న నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తూ ప్రభుత్వం తమను తీసుకుని 6 సంవత్సరాల వరకు పని కల్పిస్తూ జీవో జారీ చేసిందని చెప్పారు.జూన్ 1 నుంచి రేషన్ డిపోల ద్వారా రేషన్ ఇవ్వాలని నిర్ణయించిన కూటమి ప్రభుత్వం తమ పొట్ట కొట్టడం దారుణమని ఆరే చిన్ని వాపోయారు.కరోనా సమయంలో కూడా తాము ప్రాణాలను ఫణంగా పెట్టి రేషన్ అందించామని ఆయన చెప్పారు.9,260 ఎండియు ఆపరేటర్లు,తమకు ఒక అసిస్టెంట్ వెరసి కుటుంబానికి ఐదుగురు వంతున లక్షమంది దీనిపై ఆధారపడి జీవిస్తున్నామని ఆయన తెలిపారు.అందుకే ఈ జీవోపై పునఃపరిశీలన చేసి ఉపసంహరించుకోవాలని ఆరే చిన్ని డిమాండ్ చేశారు.తమ సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవాలని ఆరే చిన్ని కోరారు.ఎండియు ఆపరేటర్ పి.ఇందిర మాట్లాడుతూ ప్రభుత్వం తమకు అప్పగించిన పనిని సక్రమంగా, బాధ్యతతో అమలు చేస్తున్నామని, అర్థాంతరంగా తమను తొలగిస్తూ జీవో జారీ చేయడం తగదని అన్నారు.వృద్ధులు, వికలాంగులకు ఇంటికి వెళ్ళి మరీ రేషన్ ఇస్తున్నామని ఆమె చెప్పారు.తమ సేవలు కొనసాగించాలని ఇందిర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో అసోసియేషన్గౌరవాధ్యక్షుడు గారా త్రినాథ్,గౌరవ సలహాదారు నక్కా శ్రీను, ఉపాధ్యక్షుడు గూటం రాజు సుదన్ సింగ్, కార్యదర్శి వనుము సూర్య దొర తేజ,సహాయ కార్యదర్శి చొడవరపు దుర్గా ప్రసాద్, కోశాధికారి కటారి సతీష్, సభ్యులు గేదెల రామమూర్తి,గెద్దాడ అనిల్ కుమార్,కనకం రవి కుమార్,విప్పర్తి యోహాన్ రాజు,నందిగాన సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు

**పోలవరం, మే 21 (తెలుగు రాష్ట్రం విలేకరి):**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలవరం మండల ప్రజా పరిషత్. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో యోగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ ట్రైబల్ కార్పొరేషన్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. యోగాను ప్రతి ఒక్కరు తమ జీవిత భాగంగా చేసుకోవాలన్నారు. శరీరక మానసిక ఆరోగ్యానికి యోగ ఎంతో ఉపయోగకరమనీ ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వెంటనే పార్లమెంటును సమావేశపరిచి పహాలగాం దాడి తర్వాత సంఘటనలు తెలియజేయాలి గిడుగు రుద్దరాజు...



**అమలాపురం, మే 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** గురువారం ఉదయం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గిడుగు రుద్రరాజు నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం విలేకరులతొ గిడుగు మాట్లాడుతూ దేశంలో పెహలకం వంటి ఉగ్రముకల దాడుల సంఘటనలకు ఇప్పటివరకు ఉగ్రవాదులను పట్టుకోవడం జరగలేదన్నారు. టెర్రరిస్టుల సుమారు నెలరోజులు కావస్తున్న టెర్రరిస్టును ఎందుకు పట్టుకోలేదో మాకు అర్థం కావట్లేదని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం పూర్తిగా చేయవలసిన బాధ్యతలను నెరవేర్చటలేదని నిర్వీర్యం చేస్తున్నారని గిడుగు రుద్రరాజు మండిపడ్డారు. గుజరాత్ ఎలక్షన్ లను అడ్డుపెట్టుకుని సింధూర్ యుద్ధం అనే నాటకాలు ఆడుతున్నారని వాస్తవానికి దాడి చేసిన ఒక్క టెర్రరిస్టును కూడా పట్టుకోలేకపోయారని ప్రతిపక్ష బిజెపి పార్టీ అసమర్థతను ఎత్తిచూపారు. అర్జెంటుగా పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి ఆపరేషన్ సింధూరిలో మన సైనికులు ఎంతమంది చనిపోయారు మనకు ఎంత నష్టం జరిగినది ఏ విషయాలు సమగ్రంగా తెలియజేయాల్సిన అవసరం బిజెపి ప్రభుత్వంపై ఉందని తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు శ్రీనివాస్, కెకెసి అధికార ప్రతినిది పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబి,అయితాబత్తుల సుభాషిని, యార్లగడ్డ రవీంద్ర, కుడుపూడి శ్రీనివాస్, ఏలేశ్వరపు రాధాకృష్ణ మొల్లేటి వెంకటేశ్వరరావు,అడపా మాచరయ్య తోపెల్ల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసం

**-మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగా సాధనపై జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.**



కాకినాడ మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బుధవారం కాకినాడ జిల్లా క్రీడా మైదానం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యోగ ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ .. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో జె. వెంకట్రావు, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్, వివిధ యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు సాధన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాలోని వివిధ అంశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు. యోగాంధ్ర-2025 థీమ్ తో నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని యోగాపై నెల రోజుల పాటు రాష్ట్ర నలుమూలలా అవగాహన కూడా కార్యక్రమాలు, యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశంతో ఈ నెలరోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీల్ను నిర్వహించడం ద్వారా చిట్ట చివరి వ్యక్తి వరకు యోగా చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల, వార్డులలో జరిగే యోగా కార్యక్రమాలకు అసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. జిల్లా దేవాలయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లోనూ ఈ నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతాదని తెలిపారు .ఈ నెల రోజుల పాటు జరిగే యోగాఆంధ్ర 2025 కార్యక్రమం విజయవంతం చేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు.

## యోగాతోనే ఆరోగ్యవంతమైన నవసమాజ.

**-జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.**

భీమవరం:మే21(తెలుగురాష్ట్రం ప్రతినిధి).



యోగా ఆరోగ్యవంతమైన నవసమాజ నిర్మాణానికి దోహదపడుతుందని ప్రతి ఒక్కరూ యోగాకు కొంత సమయం కేటాయించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆడిటోరియంలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "యోగాంధ్ర-2025" అనే పేరుతో రాష్ట్రవ్యాప్త యోగా ప్రచారాన్ని ప్రారంభించిందని దీనిలో భాగంగా యోగ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈ మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు జరిగే యోగాంధ్ర-2025 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా అందరితో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా, మండల, గ్రామస్థాయిలో యోగపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగ ఒక ఆధ్యాత్మిక సాధన అని, ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి సహాయ పడుతుందన్నారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని యోగా అభ్యాసనపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. యోగాతో శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని అందరిలో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గిస్తుందన్నారు. క్రమంతప్పకుండా యోగా సాధన చేసి ఆరోగ్యమైన, ఆనందకరమైన జీవితాన్ని పొందాలని అన్నారు. యోగాకు భారత ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా విశిష్టమైన స్థానాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ రోజుల్లో పిల్లల నుండి పెద్దవారు వరకు అనేక రకముల ఒత్తిడిలకు గురి అవుతున్నారని దీని నుండి మనం మనల్ని కాపాడు కోవాలంటే యోగాను ప్రతి ఒక్కరూ రోజువారి చర్యలో భాగంగా ఆచరించాలన్నారు. ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదని ఇది నిరంతరం ప్రక్రియ అని ప్రతి ఒక్కరూ యోగాకు రోజులో కొంత సమయం కేటాయించాలని మన ఆరోగ్యానికి మనమే



అత్యంత బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.ఈ సందర్భంగా ఉప్పలపాటి వెంకటేశ్వర రాజు, చిక్కాల అంబికలు ఈ యోగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి వివిధ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానంపై పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డియల్డివో వై.దోసిరెడ్డి , డిఇవో ఇ.నారాయణ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కాస్మోపాలిటన్ క్లబ్ ప్రతినిధులు, మహిళలు, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గారపాటి రామ సీత ప్రమాణ స్వీకారం





ఏలూరు, మే 21,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రూ.100 కోట్ల టర్నోవర్ స్థాయికి చేరుకునేలా దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి చేసి, రైతు విశ్రాంతి భవనం నిర్మిస్తాం అని తెలియచేసారు. నిల్వలపై తక్కువ వడ్డీకి రైతులకు ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటా అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలియచేసారు పెదవేగి మండలం లక్ష్మీపురం లోని మార్కెట్ యార్డులో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గారపాటి రామసీత సహా డైరెక్టర్ల ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి , చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ సహా పలువురు కూటమి నాయకులు గారపాటి రామసీత కు అభినందనలు వెల్లువెత్తాయి. భారీ గజమాలలతో శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో అత్యధిక శాతం మంది రైతులు ఉండటంతో వారి సంక్షేమం విషయంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అటువంటి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా కూటమి పార్టీల సమన్వయంతో ఏకగ్రీవంగా గారపాటి రామసీత అదేవిధంగా మూడు పార్టీల సమన్వయంతో డైరెక్టర్లు కూడా నియామకం అవ్వటం ఎంతో అభినందనీయం అని అన్నారు. దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, మార్కెట్ యార్డ్ ను రూ.100కోట్ల టర్నోవర్ స్థాయికి తీసుకువెళ్లేలా అభివృద్ధి చేస్తామని, రైతులకు విశ్రాంతి భవనం నిర్మించటంతో పాటు రైతుల సంక్షేమానికి అవసరం అయిన అన్ని చర్యలు చేపడతామని, మొక్కజొన్న, ధాన్యం, జొన్నల నిల్వలకు గోడౌన్లు నిర్మించి, రైతులకు నిల్వలపై అతి తక్కువ ధరకే రుణాలు అందించి అండగా ఉండేలా చర్యలు చేపడతామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), నంబూరు నాగరాజు, ఈడ్పుగంటి అనిల్, మారడాని రవి, సీనియర్ నాయకులు స్టాలిన్, ఉప్పలపాటి రామ్ ప్రసాద్, తాతా సత్యనారాయణ, బొప్పన సుధా, మోతుకూరీ నాని, నేతల రవి, మోరు శ్రావణి, గుత్తా అనిల్, లాయర్ ప్రభాకర్, మందపాటి వెంకటరావు, గరికపాటి చంటి బాబు, సహా పలువురు సీనియర్ నాయకులు, మండల పార్టీల సెక్రటరీలు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, గ్రామ పార్టీల అధ్యక్షులు సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యోగ ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**-యోగాంధ్ర' యాప్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



ఏలూరు, మే 21,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక వట్లూరు టిటిడిసి లో బుధవారం ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యోగా ఓరియెంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతపై ప్రజలలో అవగాహన పెంచేందుకు 'యోగాంధ్ర' కార్యక్రమం దోహదపడుతుందన్నారు. జూన్, 21 యోగా దినోత్సవం పురస్కరించుకుని మే, 21 నుండి జూన్, 21 వతేదీ వరకు నెల రోజులపాటు యోగా మాసంగా పాటిస్తూ, యోగసాధనపై జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశంతో అవగాహన, శిక్షణ కల్పించబడుతుందన్నారు. యోగా పై శిక్షకులు అందిస్తున్న శిక్షణను అందిపుచ్చుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి నిత్యా జీవితంలో యోగా ఒక భాగం కావాలని, తద్వారా ఆరోగ్యకరమైన మంచి జీవన విధానం అలవడుతుందన్నారు. యోగా వలన ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. మన భారతీయ సంస్కృతిలో యోగా ఒక భాగమని, ప్రతీ ఒక్కరూ యోగా ను అభ్యసించవలసిన అవసరం ఉందన్నారు. జూన్, 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన రాష్ట్రానికి రావడం ఆనందదాయకమన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రతీ మండలంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం మండల స్థాయిలో తదుపరి వారం గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగా ప్రాముఖ్యతను విస్తృతం చేసేందుకు వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 'యోగాంధ్ర' కార్యక్రమం నిర్వహణలో భాగంగా రూపొందించిన యాప్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ యాప్ లో అందరూ నమోదై ఉపయోగించుకోవాలని సూచించారు. వేముల ధర్మారావు ఆధ్వర్యంలో యోగా శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఆయుష్ ఆర్ డిడి లక్ష్మి సుభద్ర, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎల్డిఎం డి. నీలాద్రి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధబాబు, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎం. ఎస్. కృపావరం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మాలిని, పౌర సరఫరా సంస్థ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, డిపిఓ కె. అనురాధ, డిసిఓ ఏ . శ్రీనివాస్, తహసీల్దార్ శేషగిరిరావు, ఐసిడిఎస్ పీడీ శారద, బిసి సంక్షేమ శాఖాధికారి నాగరాణి, డిఎస్డిఓ శ్రీనివాస్, డిసిపి ఓ సూర్యచక్రవేణి లతో పాటు యోగా శిక్షకులు జి. విజయలక్ష్మి, సిహెచ్. శివ, కె. వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## మన ధరిత్రి మన ఆరోగ్యం : మంత్రం కందుల దుర్గేష్

**-జూన్ 21 వరకు యోగపై మాసోత్సవ అవగాహన**



రాజమహేంద్రవరం, మే 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి).:

మన ధరిత్రి మన ఆరోగ్యం(యోగ ఫర్ వన్ ఎర్త్ - వన్ హెల్త్) అనే నినాదంతో ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి లు కోరారు.తూర్పు గోదావరి జిల్లా పరిధిలో యోగాంధ్ర ప్రచార కార్యక్రమం ప్రారంభోత్సవం రాజమహేంద్రవరంలోని గౌతమి ఘాట్ వద్ద బుధవారం ఉదయం నిర్వహించారు. ప్రభాత కిరణాల వెలుగులో, అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో గోదావరి నది ఒడ్డున గౌతమీ ఘాట్‌లో యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, సంయుక్త కలెక్టర్ చిన్న రాముడు, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. యోగాంధ్ర కార్యక్రమంపై రాష్ట్ర ప్రభుత్వం తనతో పాటు ఐదుగురు సభ్యుల మంత్రుల కమిటీని నియమించిందని కందుల దుర్గేష్ తెలియజేశారు. ప్రముఖులను, సెలబ్రెటీలను, కళాకారులను, కూచిపూడి నర్తకిమణులను యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయనున్నట్లు




ఆయన తెలియ చేశారు. యోగాకు అత్యంత ప్రాధాన్యం ఉందని, విదేశీయులు కూడా తమకు యోగా నేర్పించాల్సిందిగా కోరుతున్నారని దుర్గేష్ తెలియజేశారు. దండాసనం, వృక్షాసనం, సర్వాంగాసనం, అమృతాసనం వంటి ఆసనాలను వేయించి, యోగాసనాల ప్రాముఖ్యతను పాట ద్వారా అద్భుతంగా వివరించిన యోగా గురువు నాగేశ్వరరావును ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖపట్టణంలో జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగ సాధనపై గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, వివిధ యోగా అభ్యాసాలపై అంశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖామాత్యులు నారాలోకేష్ల ఆధ్వర్యంలో యోగాకు సంబంధించి వివిధ కార్యక్రమాల రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొంటారన్నారు. విశాఖలో జరిగే సభలో 5 లక్షల మంది పాల్గొని యోగా అభ్యసిస్తారని అంచనా.. ఇప్పటికే రాష్ట్రంలో యోగాభ్యాసానికి నాంది పలకాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం మొత్తం మీద 5 కోట్ల మంది యోగా అభ్యసించే విధంగా కార్యక్రమాల నిర్వహణ, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్ల ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. కమిటీ ద్వారా రాబోయే రోజుల్లో అద్భుత కార్యక్రమాల నిర్వహణ , యోగాంధ్ర-2025 థీమ్ తో నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సినీ రంగ ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు, అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కూచిపూడి కళా నృత్య కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యోగా సాధన ఒక వ్యాపకంగా మారేలా చర్యలు, ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక పరమైన అంశాల్లో భారతదేశం ప్రపంచంలో ముందంజ వేసినట్లుగా యోగా విషయంలో సైతం ప్రపంచానికి ఆరోగ్యాన్ని అందిస్తున్న దేశంగా భారత్ ను నిలబెట్టాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనకు అనుగుణంగా యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. తాను పుట్టిన రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న యోగా డే కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానానికి యోగ అత్యంత ఆవశ్యకమని, మన జీవన విధానంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ లక్ష్యం యోగా సాధకుల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని, యోగాభ్యాస ఫలితాలు అందరికీ దక్కేలా చూడడమని చెప్పారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రధాన శిక్షకులను, ఉప శిక్షకులను గుర్తించి, వారిచే ప్రజలకు యోగాపై అవగాహన శిక్షణ అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ సీతారామమూర్తి అదనపు ఎస్పి మురళీకృష్ణ, ఆర్డీవో నాయక్, డిఎస్పి భవ్య కిషోర్, డిఎంహెచ్వో డా కే.వెంకటేశ్వరరావు, ముఖ్య ప్రణాళిక అధికారి %ద% జాయింట్ డ్కెరెక్టర్ ఎల్. అప్పలకొండ తో పాటు జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యోగ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు



ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# మండలానికి ఒక ఆదర్శ పంచాయతీని తీర్చిదిద్దాలి

## -చింతలపూడి ఎమ్మెల్యే రోషన్




**చింతలపూడి, మే 21(తెలుగు రాష్ట్రం విలేఖరి):** చింతలపూడి నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఒక పంచాయతీని తీసుకోని 3 నెలలో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు. బుధవారం చింతలపూడి పట్టణంలోని వి కే ఎం ఫంక్షన్ హాల్ లో జిల్లా డీపీవో అనురాధ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను అమెరికా నుండి వచ్చింది ప్రజలకు సేవ చేయటానికి, నియోజకవర్గం అభివృద్ధి చేయటానికి. నిర్లక్ష్యం వదిలి, ప్రజలకు జవాబు దారితానంగా ఉండాలన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో పని చేసే పంచాయతి కార్యదర్శులు పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్త%శీ% చేశారు. ఎవరూ పని చేయటం లేదని, బాధ్యతయూతంగ ఉండటం లేదని వెంటనే పనితీరు మార్చుకోవాలన్నారు. 14,15 వ ఆర్థిక సంవత్సరం నిధులు వివరాలు, జమ ఖర్చులు, పన్నులు వివరాలు అందజేయాలన్నారు. తీసుకునే జీతానికి నాయ్యం చేయండి అని సూచించారు.

# అమ్మవారి హుండీ ఆదాయం రూ.6,42,563



**దేవీపట్నం, మే 21(తెలుగు రాష్ట్రం విలేకరి):** గొందూరు గ్రామంలో వేంచేసియున్న మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు సమక్షంలో అమ్మవారి హుండీలను తెరిచి లెక్కించగా10 నెలల 6 రోజులకు గాను 6,42,563/- రూపాయల ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి గంటి లక్ష్మీ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ టి.ప్రసాద్, వంగలపూడి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మనోజిత్ సర్కార్, పోలీస్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, దేవీపట్నం జనసేన మండలం ప్రెసిడెంట్ చారపు వెంకట రాయుడు, కలుం శ్రీనివాస్ దొర, జూనియర్ అసిస్టెంట్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# సంపూర్ణమైన ఆరోగ్యం యోగతోనే సాధ్యం



**రంపచోడవరం, మే 21 (తెలుగు రాష్ట్రం విలేకరి):** ఏజెన్సీలో ప్రతి వ్యక్తి ప్రతిరోజు యోగా చేసి ఆరోగ్యకరంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు.బుధవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో మానవహారంగా ఏర్పడి యోగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి వ్యక్తి ప్రతిరోజు సూర్య నమస్కారం అదేవిధంగా యోగా చేసిన ఎడల మంచి ఆరోగ్యకరంగా ఉండవచ్చని ఆయన అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం మే 21వ తారీకు నుండి జూన్ 21 తారీకు వరకు యోగ దినోత్సవం పురస్కరించుకొని గ్రామస్థాయి,మండల స్థాయి కమిటీలను నియమించి యోగ అవగాహన కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిర్వహించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. భారతదేశానికి సంబంధించిన యోగాను,ఆయుర్వేద మందులకు ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని ఆయన అన్నారు. మన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు భారతీయుల సంపదని ఆయన అన్నారు. ఏజెన్సీ లోని ప్రతి వ్యక్తి యోగ పై అవగాహన ఉంటే రానున్న తరాల వారికి తెలియజేయవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, డి ఎల్ పి ఓ పద్మ, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, తాసిల్దార్ పి.రామకృష్ణ, సిడిపిఓ సంధ్యారాణి,ఏఈ సత్యనారాయణ,ఎస్ఓ మార్తమ్మ, అగ్రికల్చరల్ అధికారి కె.లక్ష్మణ్, రంపచోడవరం పంచాయతీ కార్యదర్శి రమేష్, ఐటీడీఏ మేనేజర్ బి. రాజు,ఫిజికల్ డైరెక్టర్ భవాని ఏపీఎం రాము సోమేశ్వర స్వామి, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది అదేవిధంగా వివిధ సచివాలయాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యలమ్మ, పోతురాజు, అంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట



**జీలుగుమిల్లి, మే21(తెలుగు రాష్ట్రం విలేకరి):** తబిసి వారి గూడెంలో గిరిజనులచే " శ్రీ ముత్యలమ్మ తల్లి, శ్రీ పోతురాజు, శ్రీ అంజనేయ స్వామి విగ్రహల ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా గత మూడు రోజుల నుండి యజ్ఞ హెూమాలు మధ్య ఘనంగా నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు వేదులు జనార్ధన రావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాతపండువారి గూడెం, పాత చీమల వారి గూడెం, తబ్బిసివారి గూడెంలలో విగ్రహాల యొక్క ఊరేగింపు జరిగిందని తెలిపారు. ఈ హెూమాలను గిరిజన ఋత్వికులు కుర్సం శివ కృష్ణ, బరగడ రాజు వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నారు. నేడు ఉదయం విగ్రహాల ప్రతిష్ట గిరిజనులు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కొమరం పోతురాజు దంపతులు, మొ డియం చల్లారావు దంపతులు, పరమేశ్వర రావు, పోలరావు, ఉకె సూర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నూతన విగ్రహాల పున ప్రతిష్ట మహోత్సవం



**టీ.నర్సాపురం, మే 21 (తెలుగు రాష్ట్రం విలేకరి):** టీ. నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు వినాయక జంట సర్పాల విగ్రహాలను భక్తుల సహాయం తో పండితులు అగ్నిహెూత్రం శ్రీనివాసచార్యులు, ఫణి కుమార్ చార్యులు, కృష్ణాజిల్లా వారి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సన్నాయి మేళాలతో జయవరపు సత్యనారాయణ కుటుంబ సభ్యులచే ప్రతిష్టించ బడినది అని కమిటీ సభ్యులు తెలిపారు అనంతరం మహా అన్న సమారాధన కు యావన్మంది భక్తులు పాల్గొని విజయవంతంగా జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిట్లూరి కాశీ, జయవరపు మధు, జయవరపు బాలయ్య, ఇమ్మడి శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు

# కమ్యూనిటీ హెల్త్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

## -హెల్త్ సిబ్బందికి సంఘీభావం తెల్పిన మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, మే21 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** నిబంధనల ప్రకారం ఆరేళ్లు పూర్తి చేసుకున్న కమ్యూనిటీ హెల్త్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. తమ డిమాండ్ల సాధన కోసం 24 రోజులుగా రాజమండ్రి కలెక్టర్ వద్ద ఆందోళన చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను బుధవారం ఆయన ఆందోళన శిబిరానికి వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం తమను పట్టించుకోకపోవడంతో దశల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు స్పష్టంచేయడంతో పార్టీ తరపున అండగా ఉంటామని భరత్ హామీఇచ్చారు. ఈసందర్భంగా ఆందోళన కారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ఆరేళ్ళు వర్క్ చేస్తే, పర్మినెంట్ చేసే పరిస్థితులు ఉన్నాయని అందుకే మీ డిమాండ్ కి మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. మీ ఆందోళనకు తమ పార్టీ అండగా ఉండడమే కాకుండా ఆందోళనలో కూడా పాల్గొంటామని భరత్ వారికి చెప్పారు. గతంలో తాము అధికారంలో ఉన్నపుడు కేంద్రంలో బిజెపికి పూర్తి మెజార్టీ ఉండేదని, అయితే ఎప్పుడు తెలుగుదేశం ఎంపీల మద్దతుపై కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉందని అన్నారు. అయినప్పటికీ కేంద్రాన్ని డిమాండ్ చేయాల్సిన తెలుగుదేశం ఎందుకు కేంద్రానికి లొంగిపోయి ఉంటోందో అర్థం కావడం లేదని భరత్ వాపోయారు. కరోనా నేపథ్యంలో ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోడానికి ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ప్రభుత్వం తరపున ఏర్పాటుచేయాలని గతంలో వైసిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని భరత్ చెప్పారు. ఇందులో భాగంగా రాజమండ్రిలో కూడా మెడికల్ కాలేజీ మొదటి ఫేజ్ లోనే తీసుకొచ్చి ఎకడమిక్ కూడా స్టార్ట్ చేయించామని, మొదటి ఏడాది పూర్తయి రెండవ ఏడాదిలోకి కాలేజీ అడుగుపెట్టిందని ఆయన అన్నారు. అలాగే వైసిపి ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ లను కూడా తీసుకొచ్చిందన్నారు. అప్పట్లో కేంద్రానికి మన ఎంపీల మద్దతుతో పని లేకున్నా సరే, పోరాడి సాధించామని అయితే ప్రస్తుతం కేంద్రం మన ఎంపీలపై ఆధారపడినప్పటికీ ఎందుకు సాధించలేకపోతున్నారని భరత్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు సంపద సృష్టిస్తామని చెప్పారని, మరి ఆ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. అప్పులు చేసుకుంటూ పోతూ కూడా సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని భరత్ విమర్శించారు.

# ఎండియు ఆపరేటర్ల ఆందోళనకు మాజీ ఎంపీ భరత్ మద్దతు



**రాజమహేంద్రవరం, మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే ఎండియూ ఆపరేటర్లను రోడ్డుమీద పడేయడం దారుణమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విమర్శించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా చేస్తున్న ఎండియు ఆపరేటర్లకు భరత్ మద్దతు పలికారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరో 18 నెలల గడువు ఉన్నా తమను తొలగించడం దారుణమని ఆపరేటర్లు పేర్కొన్నారు. ప్రభుత్వం తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని ఎండియూ ఆపరేటర్లు మండిపడ్డారు. వెంటనే తమను విధుల్లోకి తీసుకోవాలని, ఎండియు ఆపరేటర్లు ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. ఈసందర్భంగా ఎండియు ఆపరేటర్లతో కల్సి ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక ఇష్టారాజ్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వ తీరుతో 18వేల కుటుంబాలు రోడ్డు పాలయ్యాయని భరత్ ఆందోళన వ్యక్తం చేసారు. ఎండియు ఆపరేటర్ల డిమాండ్లు నెరవేర్చాలని భరత్ డిమాండ్ చేశారు. ఆపరేటర్ల ఆందోళనలు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

# తెలుగు విశ్వవిద్యాలయం సాధించగలిగాను

## -ఎమ్మెల్యేగా గర్వపడుతున్నా : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మే 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** చారిత్రక, సాంస్కృతిక, కళా రాజధాని రాజమండ్రికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాధించగలిగానని సిటీ ఎమ్మెల్యేగా దీనికి గర్వపడుతున్నానని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి కేంద్రంగా తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది కూటమి ప్రభుత్వ విజయమని అన్నారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాసు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో పదేళ్ళపాటు హైదరాబాద్లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఇకపై రాజమండ్రి కేంద్రంగా ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ తాను 2024 ఆగస్టు 5న ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు ప్రతిపాదన పంపించానని, దీనిపై పూర్తి వివరాలు పంపించాలని ఆయన సూచించడంతో 2024 సెప్టెంబర్ 17వ తేదీన అన్ని వివరాలు అందచేసినట్లు తెలిపారు. ఆనాడు లోకేష్ తాత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ విశ్వవిద్యాలయం స్థాపిస్తే నేడు ఆయన మనవడు లోకేష్ దీనికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకుని మన తెలుగు వారసత్వం, చరిత్ర ప్రతిబింభించేలా రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించాలని కోరినట్లు ఆయన చెప్పారు. దీంతోపాటు బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, ఆంధ్ర మహిళా సంస్కృత కళాశాల ఏర్పాటు కావాలని కోరామని చెప్పారు. దీనివల్ల బిఎ తెలుగు అభ్యర్థులకు ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుందని సదనం కళాశాల పరిశీలనకు వెళ్ళిన సమయంలో కొందరు విద్యార్థులు చెప్పారని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఇవి కూడా ఏర్పాటు చేయాలని కోరానని వివరించారు. రాజ రాజనరేంద్రుడు పరిపాలించిన రాజమహేంద్రికి పూర్వవైభవం తెచ్చేందుకు తెలుగు విశ్వవిద్యాలయం ఇక్కడకు వచ్చే విధంగా తనవంతు చేసినకృషి ఫలించినందుకు గర్వంగా ఉందని, ఇది కూటమి ప్రభుత్వ విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్లో ఉన్న పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి 2024-25 సంవత్సరానికి 1-6-2024న తెలంగాణ విద్యార్థులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని, దీంతో యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ వి నిరీక్షణబాబు ఈ విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి మనం నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని చెప్పారని వాసు తెలిపారు. దాంతో తాను 2024 ఆగస్టు 5న మంత్రి నారా లోకేష్కు దీని చరిత్ర వివరిస్తూ ఎన్టీఆర్ స్థాపించిన యూనివర్సిటీని మనవడిగా కొనసాగించాలని అభ్యర్థించినట్లు పేర్కొన్నారు. అన్ని కలిసి వచ్చి ఇప్పుడు తెలుగు విశ్వవిద్యాలయం రాజమండ్రి కేంద్రంగా బొమ్మూరులో ఏర్పాటు కానుందని చెప్పారు. తెలుగు విశ్వ విద్యాలయం బొమ్మూరు సాహిత్య పీఠానికి 50 ఎకరాల స్థలం ఉండేదని ఇటీవల అందులో 17 ఎకరాలకు పైగా జీపీసీఎల్, నాక్, కలెక్టర్ కార్యాలయం భవనాలకు కేటాయించారని ఆయన తెలిపారు. మిగిలిన ఎకరాల్లో తెలుగు విశ్వవిద్యాలయం 12 విభాగాలు ఏర్పాటు చేయడానికి సహచర ఎమ్మెల్యేలు ఎంపీ, మంత్రి కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించి ఇది ప్రజల విజయమని వ్యాఖ్యానించారని ఎవరి చిత్రపటాలకి పాలాభిషేకం, పూల మాలలు వేయవద్దని కూడా సూచించారని చెప్పారు. తనకు సన్మానం చేసి శాలువాలు కప్పాలని అరిచి గీ పెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్ కు, యువ మంత్రి నారా లోకేష్కు ఉన్న తేడా ఇదేనని అన్నారు. తెలుగు విశ్వ విద్యాలయానికి రాజమండ్రితో పాటు శ్రీశైలం, కూచిపూడిలో కూడా కేంద్రాలు ఉన్నాయని, వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాజమండ్రి క్రైం హబ్గా మారితే కూటమి అధికారంలోకి రాగానే కల్చరల్ హబ్గా మార్చుతామని ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు తెలుగు విశ్వ విద్యాలయం సాధించి చూపించామని సగర్వంగా చెప్పారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, వై.శ్రీను, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, మరుకుర్తి రవి యాదవ్, మొకమాటి సత్యనారాయణ, అడబాల రామకృష్ణారావు పాల్గొన్నారు.ప్రొఫెసర్ నిరీక్షణ బాబు కృతజ్ఞతలు :హైదరాబాద్ నుంచి తెలుగు సాంస్కృతిక సాహిత్య రాజధాని రాజమండ్రికి తెలుగు విశ్వ విద్యాలయం తరలి వచ్చేందుకు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు కృషి చాలా ఉందని యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ నిరీక్షణ బాబు తెలిపారు. ఆయన చేసిన ప్రతిపాదనపై స్పందించి రాజమండ్రిలో తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్ కు యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ నిరీక్షణ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# దిగ్వేశ్.. ఎందుకింత ఆవేశం.. వివాదాల 'ముద్ర' అవసరమా?

కుర్రాళ్లు దూకుడుగా ఉండాలి. విరాట్ కోహ్లి ఇండియన్ క్రికెట్‌లోకి వచ్చిన దగ్గర నుంచి భారత క్రికెట్‌లో ఈ ఒరవడి ఎక్కువైంది. ప్రత్యర్థిని ఆటతోనే కాకుండా మాటతోనూ ఢీకొనాలనే తత్వం పెరిగింది. వికెట్ పడ్డాక లేదా విజయం సాధించాక దూకుడుగా సంబరాలు చేసుకోవడం ఇందులో భాగమే. కొంతమంది కుర్రాళ్లు ఇదే బాటలో వెళుతున్నట్లు కనిపిస్తోంది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ప్లేయర్ దిగ్వేశ్ రాఠీనే ఇందుకు ఉదాహరణ. విరాట్ గడ్డ దిల్లీ నుంచే వచ్చిన ఈ స్పిన్నర్.. తొలి ఐపీఎల్ లోనే ఆటతో కాకుండా దూకుడుతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచాడు. వికెట్ తీశాక దురుసుగా సంబరాలు చేసుకుంటూ చాలాసార్లు జరిమానాలు ఎదుర్కొన్నాడు. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో అతడు అభిషేక్ శర్మతో గొడవ పడి జరిమానాకు గురయ్యాడు. అంతేకాదు ఒక మ్యాచ్ సస్పెన్షన్ కూడా ఎదుర్కొంటున్నాడు.



### సంబరాలపైనే దృష్టి

వికెట్ తీసిన తర్వాత ఏ బౌలర్‌కైనా ఆనందం ఉంటుంది. కానీ సంబరాలు ప్రత్యేకంగా ఉండాలనుకొని దురుసుగా ప్రవర్తిస్తేనే ఇబ్బంది. ఐపీఎల్-18లో దిగ్వేశ్ మెరుగ్గానే బౌలింగ్ చేశాడు. 12 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు తీశాడు. తొలి ఐపీఎల్ అన్న ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో బంతులు వేస్తున్నాడు. కానీ వచ్చిన ఇబ్బందల్లా వికెట్ తీసిన ప్రతిసారీ నోట్‌బుక్ టిక్ సంబరాలు చేసుకోవడం. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఇలా దూకుడుగా సంబరాలు చేసుకోవడం వల్ల మ్యాచ్ ఫీజులో కోతను ఎదుర్కొన్నాడు.

కొత్త కుర్రాడు కదా! ఆ మాత్రం ఉత్సాహం ఉంటుంది. ఆ తర్వాత తగ్గుతాడని అనుకుంటే నోట్‌బుక్ సంబరాలనే కాస్త మార్చి గడ్డిపై సంతకం చేస్తున్నట్లు సెలబ్రేషన్స్ చేసుకోవడం మొదలుపెట్టాడు. ఐపీఎల్ చర్యలకు ఏమాత్రం బెదరకుండా అతడు తన యాటిట్యూడ్‌ను ప్రదర్శిస్తూనే ఉన్నాడు. ఆరంభంలో కొత్తగా అనిపించినా తర్వాత అభిమానులు కూడా విసుగొచ్చి సామాజిక మాధ్యమాల్లో విమర్శించడం మొదలుపెట్టారు. ఆటగాడిగా పేరు లేదు.. ఆడేది తొలి ఐపీఎల్.. అయినా ఎందుకంత దూకుడు అని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు.

### అభిషేక్‌కి బైబై చెప్పి..

సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో దిగ్వేశ్ దూకుడు ఇంకో దశకు వెళ్లింది. మెరుపు షాట్లతో మ్యాచ్‌ను లఖ్‌నవూకు దూరం చేసిన అభిషేక్ శర్మను ఔట్ చేసిన అతడు మరోసారి సంయమనం కోల్పోయాడు. మళ్లీ నోట్‌బుక్ సంబరాలతో కాస్త దూకుడుగా అభిషేక్‌కు బైబై చెప్పాడు. దీంతో సాధారణంగా నెమ్మదిగా ఉండే అభిషేక్ కూడా నోటికి పని చెప్పాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అంపైర్ వచ్చి సర్దిచెప్పాల్సి వచ్చింది. ఇంకేముంది మళ్లీ దిగ్వేశ్‌కు జరిమానా పడింది. అంతేకాదు.. ఈసారి ఓ మ్యాచ్ నుంచి సస్పెండ్ కూడా అయ్యాడు. అభిషేక్‌కు కూడా జరిమానా పడినా దిగ్వేశ్ మాత్రం తన మ్యాచ్ ఫీజులన్నీ జరిమానాలకే వాడుతున్నట్లుందంటూ నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.

దిగ్వేశ్ ఆవేశం తగించుకోకపోతే అతడి భవిష్యత్‌కే ఇబ్బందిని కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే దిగ్వేశ్ ఎంతో కష్టపడి ఐపీఎల్‌కు ఎంపికయ్యాడు. దేశవాళీ మ్యాచ్‌లు ఎక్కువగా ఆడకపోయినా టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు విజయ్ దహియా ప్రోత్సాహంతో లఖ్‌నవూ ఫ్రాంఛైజీ దిగ్వేశ్‌పై నమ్మకముంచి వేలంలో తీసుకుంది. సునీల్ నరైన్ శైలి బౌలింగ్.. ఇమ్రాన్ తాహిర్ తలకట్టుతో అతడు ఆరంభం నుంచే అభిమానులను ఆకట్టుకున్నాడు. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ లఖ్‌నవూకు మంచి ప్రత్యామ్నాయంగా మారాడు. కానీ అనుచిత ప్రవర్తన, అతి సంబరాలు చేసుకునే శైలి వల్ల అతడి నైపుణ్యం కనుమరుగై.. వివాదాల మనిషి అనే ముద్ర పడుతోంది. జరిమానాలు పడడం పక్కన పెడితే ఈ ప్రవర్తన అతడి కెరీర్‌కు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. వచ్చే ఐపీఎల్‌లోనైనా కొత్త దిగ్వేశ్‌ను చూస్తామేమో!

# వర్షం పడి MI vs DC మ్యాచ్ రద్దైతే ఎవరి పరిస్థితి ఏంటి?




ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఈ రోజు ముంబయి ఇండియన్స్, దిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానున్న ఈ మ్యాచ్‌కు వరుణుడి నుంచి ముప్పు పొంచిఉంది. ఒకవేళ వర్షం పడి మ్యాచ్ రద్దైతే.. ప్లేఆఫ్స్‌నకు చేరుకోవడం దిల్లీకి కష్టం కానుంది. ప్రస్తుతం దిల్లీ క్యాపిటల్స్ ఎలిమినేషన్‌కు అంచున ఉంది. టాప్-4లో స్థానం దక్కించుకోవాలంటే మిగిలిన రెండు మ్యాచుల్లోనూ తప్పకుండా గెలవాలి. ఒక్క మ్యాచ్‌లో ఓడినా లేదా మ్యాచ్ రద్దైనా దిల్లీ ప్లేఆఫ్స్‌నకు చేరుకునే అవకాశాలు సంక్లిష్టం కానున్నాయి. ఈ నేపథ్యంలో దిల్లీ ఆటగాళ్లు, అభిమానులు వర్షం విషయమై కాస్త ఆందోళనగా ఉన్నారు.

రానున్న నాలుగు రోజులకుగాను ముంబయికి వాతావారణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. నగరంలో దాదాపు 80 శాతం వర్షం కురిసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పట్టికలో 14 పాయింట్లతో ముంబయి ఇండియన్స్ జట్టు, దిల్లీ క్యాపిటల్స్ కన్నా ఒక పాయింట్ ముందంజలో ఉంది. ఒకవేళ ఈరోజు జరగాల్సిన మ్యాచ్ వర్షం వల్ల రద్దైతే రెండు టీమ్‌లు చెరో పాయింట్ దక్కించుకుంటాయి. అప్పుడు.. ముంబయి ఇండియన్స్ 15, దిల్లీ క్యాపిటల్స్ 14 పాయింట్లతో నిలుస్తాయి.

ముంబయి, దిల్లీ ఈ రెండు జట్లూ లీగ్ దశలో తమ చివరి మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్‌తోనే ఆడనున్నాయి. పంజాబ్ ఇప్పటికే 17 పాయింట్లు సాధించి, తన ప్లేఆఫ్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఒకవేళ ముంబయి ఇండియన్స్, దిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ రద్దైతే.. పంజాబ్ కింగ్స్, ముంబయి మధ్య జరగాల్సిఉన్న మ్యాచ్ ఫలితం పైనే దిల్లీ ప్లేఆఫ్స్ భవితవ్యం ఆధారపడి ఉంది. ఇదే జరిగితే.. దిల్లీ ప్లేఆఫ్స్‌నకు చేరుకోవడానికి ఉన్న ఏకైక మార్గం ముంబయి జట్టు, పంజాబ్ కింగ్స్ చేతిలో ఓడిపోవడమే! అందుకే ఈరోజు కచ్చితంగా మ్యాచ్ జరగాలని దిల్లీ ఫ్రాంఛైజీ యాజమాన్యం, అభిమానులు కోరుకుంటున్నారు.

# ఐపీఎల్‌కు మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ అప్పుడే!

కొన్నేళ్లుగా ఐపీఎల్ సీజన్ ప్రారంభమైన ప్రతిసారీ ధోనీ రిటైర్మెంట్‌పై వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా గత సీజన్‌లో ధోనీ మోకాలి సమస్యతో ఇబ్బంది పడ్డాడు. శస్త్రచికిత్స తర్వాత కోలుకుని తిరిగి ఈ సీజన్ ఆడుతున్నాడు. అయిదుసార్లు ఐపీఎల్ టోర్నీ విజేతగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు, ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శనతో తేలిపోతోంది. వరుసగా రెండు సీజన్లలో ప్లేఆఫ్స్‌నకు చేరుకోకపోవడం చెన్నైకి ఇదే ప్రథమం. మొత్తంగా వారి 16 ఏళ్ల చరిత్రలో వారు ప్లేఆఫ్స్‌నకు దూరమవడం ఇది మూడోసారి మాత్రమే.



ప్రస్తుత సీజన్‌లో చెన్నై ఇప్పటి వరకు 13 మ్యాచ్‌లు ఆడితే అందులో కేవలం మూడింట్లో మాత్రమే విజయం సాధించింది. 10 మ్యాచుల్లో పరాజయం పాలైంది. దీంతో 6 పాయింట్లతో పట్టికలో పదోస్థానానికి పరిమితమైంది. తాజాగా మే 20న దిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానం వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. మే 25న అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తలపడనుంది. ఈ సీజన్‌లో చెన్నైకు ఇదే ఆఖరి మ్యాచ్ కానుంది. ఈ నేపథ్యంలో ధోనీ రిటైర్మెంట్‌పై పలువురు విమర్శలు చేస్తున్నారు.

### విశ్రాంతికి వేళైంది: జోగిందర్ శర్మ

మహింంద్ర సింగ్ ఫిట్‌నెస్ స్థాయిని పరిగణనలోకి తీసుకుంటే, అతను దాన్ని నిరూపించుకోవడానికి ఆడాలి. కానీ ఇప్పుడు ధోనీ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని నమ్ముతున్నాను.

### నేనే ధోనీనైతే ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించి ఉండేవాణ్ని: సంజయ్ బంగర్

నేనే ధోనీనైతే ఈ పాటికే ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి ఉండేవాణ్ని. జట్టులో మార్పు అనేది ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది కాబట్టి రిటైర్‌మెంట్ తీసుకోవడానికి సరైన సమయం అంటూ ఏదీ ఉండదు. తాను నిష్క్రమించినా ఫ్రాంఛైజీ అభివృద్ధి అదే జరుగుతుందన్న వాస్తవాన్ని అతను ఇప్పటికైనా గ్రహించాలి.

### ధోనీనే నిర్ణయం తీసుకోవాలి: కృష్ణమాచారి శ్రీకాంత్

ఐపీఎల్‌లో కొనసాగాలా.. లేదా రిటైర్మెంట్ తీసుకోవాలా... అనే నిర్ణయం తన శారీరక స్థితి ఆధారంగా అతనే తీసుకోవాలి. కానీ ఈ వయసులోనూ కొనసాగడం మాత్రం అంత తేలికైన విషయం కాదు. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఎంతో కసరత్తు చేయాల్సి ఉంటుంది.

### ఏ విషయమో నా శరీరమే చెబుతుంది: మహేంద్ర సింగ్ ధోనీ

నేను వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఆడాలా.. లేదా.. అనే విషయం నా శరీరమే నాకు చెబుతుంది. దాని ఆధారంగానే నేను నిర్ణయం తీసుకుంటా. ప్రస్తుత ఐపీఎల్ సీజన్ ముగిసిన తర్వాత నా చేతిలో 6 నుంచి 8 నెలల సమయం ఉంటుంది. అప్పుడు నా శరీరం ఎలా స్పందిస్తుందో చూస్తా. ఒత్తిడిని తట్టుకోగలుగుతుంది అనుకుంటే కొనసాగుతా.

ధోనీ ఐపీఎల్‌లో 2008లో అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు 277 మ్యాచులు ఆడి 5,439 పరుగులు (242 ఇన్నింగ్స్‌ల్లో) చేశాడు. ధోనీ వ్యక్తిగత అత్యధిక స్కోర్ 84లి. ఇప్పటి వరకు 24 అర్ధశతకాలు చేశాడు. 375 ఫోర్లు, 264 సిక్స్‌లు బాదాడు. ఇక ప్రస్తుత సీజన్ విషయానికొస్తే.. 13 మ్యాచ్‌లు ఆడిన ధోనీ 135.17 స్ట్రైక్ రేట్‌తో 196 పరుగులు మాత్రమే చేశాడు. కీపింగ్‌లో మాత్రం కుర్రాళ్లతో పోటీపడుతూ కొన్ని మెరుపు స్టంపింగ్‌లు చేశాడు.

# యువ ఆటగాళ్లు ఒత్తిడికి గురి కావొద్దు: ఎంఎస్ ధోని




ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ 6 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. రాజస్థాన్ 17.1 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్ అనంతరం ధోని యువ క్రికెటర్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చాడు.

'మీ మీద అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు. సీనియర్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది నుంచి నేర్చుకోండి. యువ ఆటగాళ్లు 200 ప్లస్ స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేయాలనుకున్నప్పుడు, బ్యాటింగ్‌లో నిలకడ కొనసాగించడం కష్టమే. అయినా మ్యాచ్‌లో ఏ దశలో అయినా సిక్స్‌లు కొట్టగల సామర్థ్యం వారి సొంతం' అని మ్యాచ్ అనంతరం ధోని అన్నాడు.

అలాగే మ్యాచ్‌లో తమ టీమ్ ప్రదర్శన గురించి కూడా మాట్లాడాడు. 'మేం ప్రత్యర్థి జట్టు ముందు మంచి లక్ష్యమే ఉంచాం. కానీ మ్యాచ్ ఆరంభంలో త్వరత్వరగా వికెట్లు కోల్పోవడంతో లోయర్, మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి పడింది. బ్రెవిస్ చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. అతడు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు రన్‌రేట్ చక్కగా ఉంది. కానీ మేం మొదట్లోనే వికెట్లు కోల్పోవడంతో దాన్ని కొనసాగించలేకపోయాం. పేసర్ కాంబోజ్ చక్కగా బౌలింగ్ చేశాడు. మనం ఊహించిన దానికంటే అతడి బంతులు మనల్ని వేగంగా తాకుతాయి. పవర్‌ప్లేలో మూడు ఓవర్లు బౌలింగ్ చేయడమంటే అంత తేలిక కాదు. కానీ కాంబోజ్ బాగా బౌలింగ్ చేశాడు' అని ఎంఎస్ ధోని వివరించాడు.

చెన్నై సూపర్ కింగ్స్ మే 25న ఈ సీజన్‌లో తన చివరి మ్యాచ్ ఆడనుంది. అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఆ మ్యాచ్‌లో చెన్నై, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఇందులో ధోని సేన నెగ్గి, విజయంతో సీజన్ ముగించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## స్పెషల్ సాంగ్‌తో సందడి చేయబోతున్న మోనాలిసా.. ప్రత్యేక ఆకర్షణగా ఆమె అందం, ఎక్స్‌ప్రెషన్స్



ఇటీవల జరిగిన మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ యూట్యూబర్స్ దృష్టిలో పడి ఓవర్ నైట్ సెలబ్రిటీగా మారింది మోనాలిసా భోంస్లే. మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌కి చెందిన ఆమెని యూట్యూబర్ ఫొటోలు, వీడియోలు తీసి సెలబ్రిటీని చేసేశారు. ఆమె ఫొటోలు, నెట్టింట వైరల్ కావడంతో మోనాలిసా పేరు దేశ వ్యాప్తంగా మార్మోగింది. ఇంకేముంది ఆమెతో సినిమాలు చేసేందుకు మేకర్స్ క్యూ కట్టారు. పనిలో పని ఒక వ్యక్తి తాను దర్శకుడిని అని చెప్పి అగ్రిమెంట్ కూడా కుదుర్చుకున్నాడు. అయితే అతను మోసగాడని, సినిమా అవకాశాల పేరుతో మోనాలిసాను ట్రాప్ చేస్తున్నారని అతనిపై ఆరోపణలు రావడం, పోలీస్ కేసు నమోదు కావడం కూడా జరిగింది. ఈ క్రమంలో మోనాలిసా మొదటి సినిమా ఏమైందో తెలియదు. అయితే ఈ అమ్మడు పలు షాప్ ఓపెనింగ్స్, స్పెషల్ సాంగ్స్, యాడ్స్ చేస్తూ బిజీ బిజీగా మారింది. తాజాగా ఓ స్పెషల్ సాంగ్‌లో నటుడు ఉత్కర్ష్ సింగ్‌తో కలిసి నటిస్తుంది. ముంబైలో యాక్టింగ్ క్లాసెస్ ద్వారా నైపుణ్యం సంపాదించిన మోనాలిసా ఈ స్పెషల్ సాంగ్‌తో అలరించాలని అనుకుంటుంది. ఇప్పటికే కొంత షుటింగ్ పూర్తి కాగా, మొత్తం పూర్తయ్యాక యూట్యూబ్‌లో విడుదల చేయనున్నట్టు తెలుస్తుంది. ఈ పాటలో మోనాలిసా అందం, ఎక్స్‌ప్రెషన్స్ స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ఆమె నటనని ఎప్పుడెప్పుడు చూస్తామా అన్న వారికి ఇది పండగలాంటి వార్తే. ఈ మధ్య మోనాలిసా బయట ఎప్పుడు కనిపించినా మేకప్ తోనే కనిపిస్తోంది. దీంతో కొన్ని సార్లు బాగా ట్రోలింగ్ కు కూడా గురవుతోంది. అదే సమయంలో సినిమా పేరుతో మోనాలిసాను మభ్య పెడుతున్నారని ఆమెను ఛీట్ చేస్తున్నారని కూడా కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ అమ్మడు తేనెకళ్లు, డస్కీ స్కిన్, స్వచ్ఛమైన చిరునవ్వుతో యూత్‌ను మత్తెక్కిస్తోంది.

## కాస్టింగ్ కౌచ్ పై సంచలన ఆరోపణలు చేసిన సయామీ ఖేర్



సినీ పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది ఎప్పటినుంచో చర్చనీయాంశంగా ఉంది. తాజాగా, ప్రముఖ నటి సయామీ ఖేర్ తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని పంచుకున్నారు. తెలుగు చిత్రసీమకు చెందిన ఓ మహిళా ఏజెంట్ ఆమెను "సర్దుకుపోవాలని" కోరినట్లు ఆమె వెల్లడించారు. అయితే, సయామీ అలాంటి పనులకు దూరంగా ఉంటానని, కొన్ని పరిమితులు తనకు ఉన్నాయని ఆమెకు స్పష్టం చేసినట్లు తెలిపారు. సయామీ ఖేర్ 2015లో 'రేయ్' అనే తెలుగు సినిమాతో తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 2016లో 'మిర్జియా'తో హిందీలో అడుగుపెట్టారు. 'మౌళి', 'చోక్డ్', 'వైల్డ్ డాగ్', 'ఘూమర్' వంటి చిత్రాలతో పాటు 'స్పెషల్ ఆప్స్', 'ఫాదూ' వంటి వెబ్ సిరీస్‌లలో కూడా ఆమె నటించి మెప్పించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తనకు వచ్చిన అవకాశాల పట్ల సంతోషంగా ఉన్నానని, అయితే కెరీర్ మొదట్లో ఓ సంఘటన తనను తీవ్రంగా బాధించిందని తెలిపారు. కాస్టింగ్ కౌచ్ పై సంచలన ఆరోపణలు చేసిన సయామీ ఖేర్‌సయామీ మాట్లాడుతూ, "నా కెరీర్ తొలినాళ్లలో, ఓ తెలుగు సినిమా ఏజెంట్ నన్ను కలిశారు. సినిమా అవకాశాల కోసం కొన్ని విషయాల్లో 'సర్దుకుపోవాల్సి' ఉంటుందని ఆమె నాతో అన్నారు. ఒక మహిళ అయి ఉండి మరో మహిళతో ఇలా మాట్లాడటం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది" అని వివరించారు. ఆ ఏజెంట్ మాటలకు తాను మొదట అర్థం కానట్లు నటించానని, కానీ ఆమె పదేపదే అదే విషయం ప్రస్తావించడంతో, "క్షమించండి, మీరు నన్ను ఆ మార్గంలో వెళ్లమని సూచిస్తున్నారని అనుకుంటున్నాను. కానీ నాకు కొన్ని పరిమితులు ఉన్నాయి, వాటిని నేను ఎప్పటికీ దాటను," అని సున్నితంగా తిరస్కరించినట్లు సయామీ తెలిపారు. తన సినీ జీవితంలో ఓ మహిళ నుంచి ఇలాంటి ప్రతిపాదన రావడం అదే మొదటిసారి, చివరిసారి అని ఆమె పేర్కొన్నారు. ఇటీవల కాలంలో సయామీ ఖేర్ 'జాట్' అనే యాక్షన్ డ్రామాలో ఎస్సై పాత్రలో కనిపించారు. అంతకుముందు 2023లో 'ఘూమర్', '8 ఏ.ఎం. మెట్రో' చిత్రాల్లో ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం సయామీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఈ సంఘటన సినీ పరిశ్రమలో మహిళల భద్రత, గౌరవం, మరియు సమానత్వం పై మరింత చర్చలకు దారితీస్తుంది. సయామీ ఖేర్ వంటి నటి ఈ విషయాన్ని పంచుకోవడం, ఇతరులకు ప్రేరణగా నిలుస్తుంది. ఇది పరిశ్రమలో మార్పు కోసం ఒక చిన్న అడుగు మాత్రమే. ఇలాంటి సంఘటనలు పరిశ్రమలో మరింత చర్చలకు, అవగాహనకు దారితీస్తాయి. మహిళల భద్రత, గౌరవం, మరియు సమానత్వం కోసం పరిశ్రమలో మార్పులు అవసరం.

## 'థగ్ లైఫ్' నుంచి 'షుగర్ బేబీ' సాంగ్ రిలీజ్




కమల్ హాసన్ హీరోగా, మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'థగ్ లైఫ్' సినిమా నుంచి "షుగర్ బేబీ" అనే రెండో పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ పాటలో త్రిష ప్రధానంగా కనిపించింది. ఈ పాటకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు, అనంత శ్రీరామ్ తెలుగులో సాహిత్యం అందించారు. అలెగ్జాండ్రా జాయ్, శుభ, నకుల్ అభ్యంకర్ ఈ పాటను పాడారు. 'థగ్ లైఫ్' చిత్రం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. కమల్ హాసన్, శింబు, త్రిష, ఐశ్వర్య లక్ష్మి, అశోక్ సెల్వన్, జోజూ జార్జ్, నాజర్, అభిరామి వంటి తారాగణం ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా ఒక గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా రూపొందించబడింది.

## అవి లేకపోతే.. మనకు మనుగడ ఉండదు: పూరి జగన్నాథ్



తేనెటీగలు లేకపోతే మానవ మనుగడ ఉండదని దర్శకుడు పూరి జగన్నాథ్ అన్నారు. ఆడ తేనెటీగలు ఏం చేస్తాయో, మగ తేనెటీగలు ఏం చేస్తాయో చెప్పారు. తన 'పూరి మ్యూజింగ్స్'లో భాగంగా హనీబీస్ గురించి పూరి జగన్నాథ్ పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే.."తేనెటీగల గురించి చదువుతుంటే ఎన్నో ఆసక్తికర విషయాలు తెలిశాయి. వాటిది స్త్రీ ఆధిపత్యంతో నడిచే సమాజం. రాణి తేనెటీగ గుడ్లు పెడుతుంది. గూడు కట్టడం, తేనె కలెక్ట్ చేయడం, లార్వా సంరక్షణ.. ఇలా అన్నింటినీ వర్కర్ బీస్ (ఆడ తేనెటీగలు) చేస్తాయి. డ్రోన్ బీస్ (మగ తేనెటీగలు)కు పనేం ఉండదు. గూడు చుట్టూ తిరుగుతూ ఉంటాయి. తేనెటీగలు 24కి.మీ వేగంతో రోజూ 10కి.మీ. ప్రయాణిస్తాయి. ఒక్కో తేనెటీగ 5000 నుంచి 10000 పువ్వులను సందర్శిస్తుంది. ఇవి అతినీల లోహిత కిరణాలను చూడగలవు. పువ్వు చుట్టూ తిరిగి అందులో తేనె ఉందో, లేదో తెలుసుకుంటాయి. కొన్ని ఆహారాన్ని వెతుక్కుంటూ ప్రయాణం చేస్తాయి. ఎక్కడైనా అపార సంపద కనిపిస్తే.. మాటలు రావు కాబట్టి డ్యాన్స్ చేస్తూ మిగిలిన వాటికి సమాచారం అందిస్తాయి. దాన్నే వాగల్ డ్యాన్స్ అంటారు" విడాకుల కేసు.. నెలకు రూ.40 లక్షల భరణం కోరిన జయం రవి భార్య"శీతాకాలంలో వాటికి చలి ఎక్కువైందనిపిస్తే.. రెక్కలు ఆడిస్తూ వేడిని పుట్టిస్తాయి. 32 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ హీట్ జనరేట్ చేసిన అనంతరం గూడులో పడుకుంటాయి. తేనెటీగల వల్ల ప్రధానంగా పాలినేషన్ జరుగుతుంది. అదేగానీ జరగకపోతే మనం తినేందుకు పండ్లు, కూరగాయలు ఉండవు. అందుకే తేనెపట్టును చూస్తే, దాన్ని పాడుచేయకండి. మీ ఇంట్లో తేనెపట్టు కనిపిస్తే భయపడకండి. మీ ఇల్లు ఎంతగానో నచ్చడం వల్లే అవి రావొచ్చు. మీ ఇంటి పెరటిలో పురుగుల మందు వినియోగాన్ని ఆపేయండి. అలా చేస్తే వీటి జాతి అంతరించిపోతుంది. అవి లేకపోతే మనకు మనుగడ ఉండదు. మనం అన్నీ తయారు చేయగం కానీ తేనెను చేయలేం. మీ ఇంట్లో ఉండే తేనెను కొంచెం కూడా వృథా చేయొద్దు. అది ఎంతో విలువైంది. తేనెను జాగ్రత్తగా భద్రపరిస్తే ఎన్నేళ్లైనా ఉంటుంది" అని అన్నారు.

## మోహన్‌లాల్ పుట్టినరోజున 'వృషభ' ఫస్ట్ లుక్ విడుదల



మళయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ బుధవారం తన 65వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా, ఆయన నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'వృషభ' నుంచి ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో మోహన్‌లాల్ భీకరమైన యోధుడి అవతారంలో కనిపించి అభిమానులను ఆశ్చర్యపరిచారు. బంగారు-గోధుమ వర్ణంలో డ్రాగన్ పొలుసుల వంటి నమూనాలతో రూపొందించిన కవచం ధరించి, పొడవాటి జుట్టు, దట్టమైన గడ్డం, నుదుట తెల్లటి తిలకంతో ఆయన లుక్ ఎంతో ఆసక్తికరంగా ఉంది. సంప్రదాయ ఆభరణాలు, ముక్కుపుడకతో ఆయన గంభీరమైన రాచరికపు వీరుడిలా కనిపించారు. ఈ ఫస్ట్ లుక్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకున్న మోహన్‌లాల్, "ఇది చాలా ప్రత్యేకం. నా అభిమానులందరికీ అంకితం. నిరీక్షణ ముగిసింది. తుపాను మేల్కొంది. గర్వంగా, శక్తివంతంగా 'వృషభ' ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరిస్తున్నాను. ఇది మీ ఆత్మను ఉత్తేజపరిచి, కాలంతో పాటు ప్రతిధ్వనించే కథ" అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన పుట్టినరోజున ఈ లుక్‌ను విడుదల చేయడం మరింత సంతోషాన్నిచ్చిందని, అభిమానుల ప్రేమే తనకు గొప్ప బలమని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## హీరోయిన్ లేదు పాటలు లేవు అయిన భారీ లాభాలు పొందిన 'ఖైదీ'




కథే హీరోగా నిలిచిన 'ఖైదీ' హార్ట్ టచ్ చేసే సాలిడ్ సినిమాకొన్ని సినిమాలు ప్రేక్షకులను విపరీతంగా ఎంటర్‌టైన్ చేస్తాయి. కొన్ని మాత్రం ప్రేక్షకుడి హృదయాన్ని తాకుతాయి. అలాంటి అరుదైన చిత్రాల్లో తమిళ స్టార్ హీరో కార్తీ నటించిన 'ఖైదీ' ఒకటి. ఈ చిత్రం టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. నయా ఫార్ములాలతో, కొత్త కథనాలతో, నటన ఆధారిత ప్రదర్శనతో రూపొందిన ఈ సినిమా, తెలుగు ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. సాంప్రదాయ సినిమాలకి భిన్నంగా ఇందులో పాటలు ఉండవు, హీరోయిన్ పాత్రే ఉండదు. అయినా మాత్రం థ్రిల్, ఎమోషన్, యాక్షన్ అన్నింటినీ కలగలిపి ప్రేక్షకులను కట్టిపడేసింది. 'సినిమా అంటే కథ, కథన శైలి, నటనా నైపుణ్యం మాత్రమే ఉంటే సరిపోదు' అన్న భావనను ఈ చిత్రం తప్పుబట్టింది. ఖైదీ సినిమా చూపించిన మార్గం చిన్న సినిమాలు ఎంత పెద్ద విజయాలు సాధించగలవో నిదర్శనం. ఓ వైపు స్టార్ హీరోలు, బడా డైరెక్టర్లు, భారీ బడ్జెట్లతో కూడిన కమర్షియల్ ఫార్ములాలే మునుపటి వరకు సినిమా హిట్స్‌కు అద్దం పట్టేవి. కానీ ఖైదీ మాత్రం పూర్తిగా డిఫరెంట్. కథే హీరోగా నిలిచింది. కార్తీ పాత్రలో జీవించాడు. ఒక్కరే తెరపై నడిపించినా, ప్రేక్షకులు అక్షరాలా మెస్మరైజ్ అయ్యారు. హీరోయిన్ లేదు పాటలు లేవు అయిన భారీ లాభాలు పొందిన పాటలు లేవు.. హీరోయిన్ లేదు.. అయినా హిట్ ఖచ్చితంఇప్పటి వరకూ మనం చూసిన సినిమాల్లో స్పెషల్ సాంగ్స్, మాస్ ఫైట్స్, గ్లామర్ ఎలిమెంట్స్ తప్పనిసరిగా ఉంటాయి. కానీ ఖైదీ అందుకు పూర్తి భిన్నం. ఈ సినిమాలో హీరో తన కూతురిని కలవాలన్న ఒక్క లక్ష్యంతో కదులుతాడు. ఈ యాత్రలో ఎదురయ్యే మాఫియా, పోలీస్ వ్యవస్థ, అనేక అడ్డంకులను ఓ రాత్రిలో ఎదుర్కొన్న కథే 'ఖైదీ'. కథనం అంతటా టెన్షన్, ఎమోషన్, యాక్షన్ నింపి, డైలాగ్స్‌కంటే విభిన్న విజువల్స్‌తో దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ సినిమాలోని ఫైట్స్ ప్రేక్షకులను కుర్చీలో కూర్చోనివ్వకుండా చేస్తాయి. ప్రతి ఎలివేషన్ సీన్, ప్రతి ట్విస్ట్ మెదడు మీద ఆడుతుంది. కేవలం కథే ఆధారంగా ఓ సినిమాను ఎలా సస్పెన్స్, థ్రిల్, ఎమోషన్‌తో నింపి చూపించాలో 'ఖైదీ' మాస్టర్ క్లాస్. ఇది హిట్ సినిమా కాదు.. ఇది ఓ అద్భుత అనుభూతి. బడ్జెట్ కంటే భారీగా లాభాలు..డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రం, రూ.4 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో థియేటర్లలోకి వచ్చి, రూ.7.15 కోట్ల షేర్‌ను సాధించింది. ఈ సినిమాకు రూ.3.15 కోట్ల నికర లాభాలు లభించాయి. యథార్థంగా చూస్తే ఇది చిన్న సినిమా. కానీ దీని విజయం మాత్రం పాన్ ఇండియా స్థాయిలో చర్చకు దారితీసింది. కథకు ప్రాధాన్యం ఇచ్చి రూపొందించిన సినిమాలు పెద్ద సినిమాలకు సవాల్ విసరగలవని ఖైదీ మరోసారి నిరూపించింది. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో మొదటి అధ్యాయం'ఖైదీ' చిత్రం డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ సృష్టించిన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్లో మొదటి భాగం. ఈ చిత్రంలో కొన్ని కీలక అంశాలు, పాత్రలు లోని తర్వాతి చిత్రాలైన 'విక్రమ్', 'లియో'లోకి కూడా సాగాయి. దీనితో, ఖైదీ కథను విస్తరించడానికి భారీ అవకాశాలు వచ్చాయి. ఇప్పటికే ఖైదీ సీక్వెల్‌పై అధికారిక ప్రకటన రాబోతున్నట్లు సమాచారం. ఫ్యాన్స్‌కి ఇది విందే కాక పండగ.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339